జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 276 విశాఖపట్నం శనివారం 03 జూన్2023 8 పేజీలు వెల : 5.00

# 'వైఎస్ఆర్ యంత్రసేవ' పథకం ప్రారంభం

## రైతులకు అండగా గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చాం.. జగన్





గుంటూరు: రైతులకు తక్కువ ఖర్చుతో ఆధునిక వ్యవసాయ పరికరాలను తీసుకురావాలనే ఉద్దేశంతో 'వైఎస్ఆర్ యంత్రసేవ' పథకం ప్రారంభించినట్లు ఏపీ సీఎం జగన్ అన్నారు. గుంటూరులోని చుట్టగుంటలో నిర్వహించిన వైఎస్ఆర్ యంత్రసేవా పథకం కింద వ్యవసాయ పరికరాల పంపిణీని సీఎం ప్రారంభించారు. రైతులకు ట్రాక్టర్లు, హార్వెస్టర్లను ఆయన పంపిణీ చేశారు. దీంతో పాటు రూ.125.48 కోట్ల రాయితీ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద 2,562 ట్రాక్టర్లు, 100 హార్వెస్టర్లు, 13,573 ఇతర వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే రెండు విడతల్లో పంపిణీ పూర్తిచేశామన్నారు. ఇంకా ఎవరైనా మిగిలితే దరఖాస్తు చేసుకోవాలని.. వారికి అక్టోబర్‌లో యంత్ర పరికరాలను అందజేస్తామని తెలిపారు.

రైతులకు అండగా నిలిచి గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గుంటూరులో వైఎస్సార్ యంత్ర సేవా మెగా మేళా ప్రారంభించారు సీఎం జగన్. చుట్టుగుంట సెంటర్‌లో రూ. 361.29కోట్ల విలువైన 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్ హార్వెస్టర్లను రైతు గ్రూపులకు సీఎం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పంపిణీ చేశారు. 13,573 ఇతర వ్యవసాయ పనిముట్లను సైతం సీఎం జగన్ పంపిణీ చేశారు. రైతన్నల గ్రూప్‌ల ఖాతాల్లో రూ.125.48 కోట్ల సబ్సిడీ జమ చేశారు. అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ రైతన్నకు అండగా వైఎస్సార్ యంత్ర సేవా పథకం ఉందన్నారు. ప్రతీ ఆర్బీకే పరిధిలో తక్కువ ధరకు యంత్ర పనిముట్లు అందజేస్తున్నామన్నారు. ప్రతీ ఆర్బీకేలో అందుబాటులోకి రైతులకు కావాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు ఉన్నాయన్నారు. ఆర్బీకే పరిధిలోని రైతన్నలకు వ్యవసాయ పనిముట్లు అందించామన్నారు. ఇ?ప్పటికే 6,525 ఆర్బీకే, 391 క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలు ఏర్పాటయ్యాయన్నారు. రైతు గ్రూపులకు కొత్తగా రూ.361.29కోట్ల విలువైన ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లను అందించామన్నారు. ప్రతీ ఆర్బీకే సెంటర్‌లో యంత్రాలకు రూ.15లక్షలు కేటాయించామన్నారు. ప్రతీ ఆర్బీకే సెంటర్‌లో రైతులకు కావాల్సిన ట్రాక్టర్లు, ఏమి అవసరమో వారినే అడిగి అందజేస్తామన్నారు. అందులో భాగంగానే వైఎస్సార్ యంత్ర సేవ యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. అక్టోబర్‌లో 7లక్షల మందికి లబ్ధి కలిగేలా యంత్రాలు అందిస్తామన్నారు. రైతులందరికీ మంచి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహారం..

## ఢిల్లీ ఆర్డినెన్స్ వివాదంపై కేజ్రీవాల్‌కు సోరెన్ మద్దతు

రాంచీ: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ విమర్శించారు. ఆర్డినెన్స్ వివాదంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తన మద్దతును ఆయన ప్రకటించారు. ఢిల్లీలో అధికారుల నియామకాలకు సంబంధించి కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై సీఎం కేజ్రీవాల్ పోరాడుతున్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీల మద్దతును కూడగడుతున్నారు. ఇందులో భాగంగా పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌తో కలిసి జార్ఖండ్ సీఎం హేమత్ సోరెన్‌ను రాంచీలో శుక్రవారం కలిశారు. కేంద్రం ఆర్డినెన్స్‌ను పార్లమెంట్ ఎగువ సభలో అడ్డుకునేందుకు మద్దతు కోరారు. కాగా, ఈ సందర్భంగా జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. ఎన్నికైన ప్రభుత్వాన్ని పని చేయకుండా కేంద్రం అడ్డుకుంటున్నదని, ప్రజాస్వామ్య నిర్మాణాన్ని ప్రభావితం చేస్తున్నదని విమర్శించారు. దేశానికి బలమైన భిన్నత్వంలో ఏకత్వం కూడా కేంద్రం చర్యలతో దెబ్బతింటున్నదని ఆరోపించారు. 'కేంద్ర ప్రభుత్వం సమాఖ్య నిర్మాణం గురించి మాట్లాడుతుంది. కానీ పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తుంది. కేంద్ర ప్రభుత్వానికి మిత్ర పక్షాలు కాని పార్టీలు కూడా దాదాపు అదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయన్నది ఈ రోజు స్పష్టమైంది. ఇది ఆందోళన కలిగించే విషయం' అని అన్నారు. మరోవైపు బీజేపీ కేవలం ప్రతిపక్ష పార్టీలపైనే కాదు దేశ పౌరులపై కూడా దాడి చేస్తోందని హేమంత్ సోరెన్ మండిపడ్డారు. ఢిల్లీ ఆర్డినెన్స్ గురించి తమ పార్టీలో చర్చిస్తామని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితిని బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తామని వెల్లడించారు.



# ఐదు హామీలను నెరవేర్చే ప్రయత్నంలో సిద్ధరామయ్య ప్రభుత్వం

బెంగళూరు : ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన ఐదు హామీలను కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తేనుంది. ఎన్నికల హామీలపై శుక్రవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమాశంలో కేబినెట్ మంత్రులతో ఐదు హామీల అమలుపై చర్చించినట్లు సిఎం సిద్ధరామయ్య తెలిపారు. ఈ హామీలన్నీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయనున్నట్లు కర్ణాటక సిఎం వెల్లడించారు. ఇక ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం డికె శివకుమార్ కూడా ఎన్నికల హామీలకు సంబంధించిన కార్డులపై సంతకం చేశామని అన్నారు.కాగా, ఉచిత విద్యుత్ పథకం (గృహ జ్యోతి) ఈ ఏడాది నుంచే అమల్లోకి రానుంది.



200 యూనిట్ల కంటే తక్కువ ఉంటే గృహ వినియోగదారులు బిల్లు కట్టాల్సిన పనిలేదు. గృహ జ్యోతి పథకం కింద 200 కంటే తక్కువ యూనిట్లు ఉంటే దాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకం ఈ ఏడాది నుంచే అమల్లోకి రానున్నట్లు సిఎం సిద్ధరామయ్య ప్రకటించారు. ఇక ప్రతి కుటుంబంలోని మహిళా పెద్దలకు నెలకు రూ. 2000 చెల్లించనున్నట్లు కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అయితే బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయాల్సి రావడం, ఆధార్ లింక్ చేయడంలో సాంకేతిక సమస్యల కారణంగా ప్రతి ఇంట్లో మహిళా పెద్ద ఎవరనేది ప్రభుత్వం నిర్ధారించేందుకు వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టింది. ఈ ప్రక్రియ జూన్ 15 నుండి జులై 15 వరకు జరుగుతుంది. ఈ పథకం కింద మహిళలకు అందించే డబ్బును ఆగస్టు 15 లోగా చెల్లించనున్నట్లు సిద్ధరామయ్య వెల్లడించారు. ఈ పథకం కేవలం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికే కాదు (బిపిఎల్) అందరికీ వర్తిస్తుంది. ఇప్పటికే పెన్షన్ పొందుతున్న ఇంటి మహిళలు కూడా ఈ పథకానికి అర్హులు. అన్నభాగ్య పథకం కింద బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి పది కిలోల బియ్యం అందజేయనున్నట్లు కాంగ్రెస్ హామీ ఇచ్చింది.

# తొమ్మిదేళ్లయినా అమలు కాని విభజన హామీలు

## కేసుల మాఫీ కోసం హోదా తాకట్టు

## మా మేనిఫెస్టో బాగుందని ఒప్పుకున్న జగన్: చంద్రబాబు



అమరావతి బ్యూరో : రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు గడిచినా ఇప్పటి వరకు విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు కాలేదని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో అనేక హామీలను కేంద్ర ప్రభుత్వం చట్టంలో పొందుపరిచిందని తెలిపారు. ఈ చట్టం కాలపరిమితి మరో ఏడాదితో ముగుస్తుందని గుర్తు చేశారు. చట్టంలోని హామీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని చంద్రబాబు అన్నారు. కేంద్రాన్ని ప్రశ్నించకుండా సిఎం జగన్ రాష్ట్రానికి అన్యాయం చేశారని విమర్శించారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, కడప స్టీల్ ప్లాంట్, విశాఖ మెట్రోరైల్, వైజాగ్-చెన్నై కారిడార్ గురించి కనీసం మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న వ్యక్తి కేసుల మాఫీ కోసం తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. కేసులపై కేంద్రంతో లాలూచీ పడ్డారని, రాజ్యసభ సీట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. శివరామకృష్ణన్ కమిటీ సూచన మేరకు రాజధానిగా ప్రకటించిన అమరావతికి అసెంబ్లీ సాక్షిగా వైసిపి అంగీకరించిందన్నారు. ఇప్పుడు మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుందని విమర్శించారు. తొమిదేళ్లు గడిచినా రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో రెండు రాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండేలా సమన్యాయం చేయాలని టిడిపి పోరాడిందని తెలిపారు. విభజన తరువాత రూ.16 వేలకోట్ల లోటు బడ్జెట్, రూ.1.10 లక్షల కోట్ల అప్పు, 22.5 మిలియన్ యూనిట్ల (ఎంయు) విద్యుత్ కొరతతో పాలన ప్రారంభించానని చెప్పారు. (మిగతా 2లో..)

# ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం..

## 179కి చేరిన క్షతగాత్రుల సంఖ్య



భువనేశ్వర్ : ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. బహనాగ స్టేషన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో క్షతగాత్రుల సంఖ్య 179కి చేరింది. క్షతగాత్రులను సోరో, గోపాల్‌పూర్, ఖంటపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఘటనాస్థలికి చేరుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్, ఓడీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమైంది. రైల్వే అధికారులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బోగీల్లో ఇరుక్కున్న ప్రయాణికులను బయటకు వెలికి తీస్తున్నారు. క్షతగాత్రుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. గూడ్స్ రైలును ఢీకొనడంతో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లోని ఏడు బోగీలు బోల్తా పడ్డాయి. పశ్చిమ బెంగాల్‌లోని హౌరా నుంచి తమిళనాడు రాజధాని చెన్నై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాద ఘటన నేపథ్యంలో రైల్వే పోలీసులు హెల్ప్‌లైన్ నంబర్లు ప్రకటించారు. 044-2535 4771, 67822 62286, బెంగాల్ హెల్ప్ లైన్ నంబర్లు - 033 - 2214 3526, 2253 5185.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

# సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరథం..

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం, సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 28 వ డివిజన్ 204 వ వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి కనవర్తి కొండలరావుతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాజా వీధి, సాయిరామ్ వీధి, నర్రా వారి వీధి, జనార్ధన్ రావు వీధులలో విస్తృతంగా పర్యటించారు. ప్రతిఒక్కరినీ పేరుపేరున పలకరిస్తూ అన్ని శాఖల అధికారులతో కలిసి వినతులు స్వీకరించారు. జగనన్న ప్రభుత్వం



తమ సొంతింటి కల సాకారం చేసిందని ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ప్రజాప్రతినిధులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. సొంత ఇల్లు లేని పేదవాడు ఉండకూడదన్న లక్ష్యంతో ఈ ప్రభుత్వం నగరంలో లక్ష మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేసిందని మల్లాది విష్ణు చెప్పారు. చంద్రబాబు అధికారంలో ఉన్న 14 ఏళ్లలో ఏ ఒక్క పేదవాడికి గజం భూమి ఇవ్వలేకపోయారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా, ఇవ్వని పథకాలనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరుస్తున్నారని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. మేనిఫెస్టోలో చెప్పకపోయినా రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర అగ్రవర్ణ సామాజికవర్గాల్లోని పేద మహిళలకు కూడా మేలుచేయాలన్న సత్సంకల్పంతో ఈబీసీ నేస్తం పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. రెండో విడత ద్వారా సెంట్రల్లో 2,439 మందికి రూ. 3.65 కోట్ల లబ్ధి చేకూర్చగా.. వీరిలో 299 మంది కమ్మ, 325 మంది రెడ్డి, 704 మంది ఆర్యవైశ్య, 831 మంది బ్రాహ్మణ, 198 మంది క్షత్రియ, 15 మంది వెలమలు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తొలి విడతలో 1,947 మంది ఖాతాలలో రూ. 2 కోట్ల 92 లక్షల 5 వేలు జమ చేయగా.. మొత్తంగా రూ. 6.57 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. అటువంటి ప్రభుత్వానికి అండగా నిలవాలని అక్కచెల్లెమ్మలను కోరారు. తెలుగుదేశం పాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యమని విమర్శించారు. మీ ఐదేళ్ల పాలనలో విసిగిపోయిన ప్రజలు దుర్మార్గమైన పాలనకు చరమ గీతం పాడారన్నారు. అయినా చంద్రబాబు, లోకేష్ తీరులో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గూర్చి నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని, తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఈ(వాటర్ సప్లై యూజీడీ) రామకృష్ణ, సీడీఓ జగదీశ్వరి, నాయకులు బెజ్జం రవి, భోగాది మురళి, కమ్మిలి రత్న, శ్రీనివాస్, రామకృష్ణ, దుర్గాప్రసాద్, కొండా, కగ్గా పాండు, రాజశేఖర్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీ పరిపాలనలో భారతదేశం ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకుంది

పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.): నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలన ప్రపంచ దేశాల్లో భారతదేశం నెంబర్ వన్ స్థానంలోకి తీసుకువచ్చారని బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు అన్నారు. పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సమావేశం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని స్థానిక సత్తెనపల్లి రోడ్డులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా పల్నాడు జిల్లా అధ్యక్షుడు మేళం మధుబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ఎస్సీ మోర్చా జోనల్ ఇన్చార్జి పేములా మరియు నరసరావుపేట పార్లమెంట్ సంయోజక్ పునుగుల రవిశంకర్, అతిధులుగా పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పెరిగే లక్ష్మణ్ , రాష్ట్ర కార్యదర్శి ఇత్తడి కిరణ్ , గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దారా అంబేద్కర్, తాడువాయి నాగ రామకృష్ణ రాష్ట్ర కో కన్వీనర్ ప్రకృతి వ్యవసాయం మరియు మిల్లెట్స్, అమ్మ జిలాని రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి పాల్గొన్నారు. ఈ సంధ్బంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మోజీ మాట్లాడుతూ నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన పై వారి నాయకత్వంలో భారతదేశం యొక్క అభివృద్ధి గురించి మాట్లాడారు. పొరుగు దేశాల తీవ్రవాద చర్యల నిరోధం బార్డర్ తీవ్రవాదాన్ని రూపుమాపిన విధానం మానిటైజేషన్ ద్వారా మన శత్రుదేశం అయిన పాకిస్తాన్ యొక్క హీనస్థితికి మరియు ఆర్థిక పురోగతి ప్రపంచంలోనే ఐదవ స్థానానికి ఎగబాకిన వైన్యం గురించి మాట్లాడటం జరిగింది. నరసరావుపేట పార్లమెంటు సంయోజక్ పునుగుల రవిశంకర్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కరోనా విపత్తుకు అల్లాడిపోతున్న సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కరోనా వ్యాక్సియేషన్ ద్వారా కోట్ల మందికి ప్రాణదాత అయిన వైనం మౌలిక సదుపాయాలు మరియు జాతీయ రహదారులు అభివృద్ధి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో లక్షల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి ఇలా ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. దేశానికే తలమానికం నరేంద్రుడి నాయకత్వం కావాలని ఆయన నాయకత్వం లో ప్రపంచ దేశాలలో భారతదేశం నెంబర్ వన్ గా అవతరిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం కార్యవర్గ సమావేశం లో పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మేళం మధుబాబు మాట్లాడుతూ 9 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలన గురించి 30 రోజుల కార్యచరణ గురించి ప్రజల్లోకి మోడీ



అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి సేవల గురించి అభివృద్ధి పనుల గురించి పరిపాలన గురించి ఏ విధంగా గడపగడపకు తీసుకెళ్లాలో , అలాగనే శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు, మండల కమిటీలు, భవిష్యత్తు కార్యాచరణ, బూతు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎస్సీ మోర్చా బలోపేతం కావటానికి పలు సూచనలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లా రాము, జిల్లా ఉపాధ్యక్షుడు నేలపాటి జై కుమార్, జిల్లా కార్యదర్శి వడ్లమూడి వెంకయ్య , పల్నాడు జిల్లా ఎస్పీ అధ్యక్షుడు విజయ్ కుమార్ , పల్నాడు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉల్లి రమాదేవి, కిసాన్ మోర్చ మైలవరం సుబ్బారావు 9 సంవత్సరాల సుపరిపాలన 30 రోజుల కార్యక్రమ ఎస్సీ మోర్చ అసెంబ్లీ ఇన్చార్జులు బంక స్వాతి, మీసాల భాగ్యరాజు, ధర్నాసి చిన్న , కోటయ్య , డివి కుమార్ మరియు ఎస్సీ మోర్చా మహిళా నాయకురాలు సిహెచ్ అమర సువార్తమ్మ, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమంగా తరలిస్తున్న ఆవులు

### నిలువరించి, పోలీసులకు సమాచారం ఇచ్చిన గో సంరక్షణ సభ్యులు




నూజివీడు, జూన్ 02, ప్రజాపాలన ప్రతినిధి: అక్రమంగా ఆవులను, దూడలను కబేళాలకు తరలిస్తున్న సమాచారంతో గో సంరక్షణ సమితి సభ్యులు నిలువరించి పోలీసులకు సమాచారం అందించిన ఘటన నూజివీడు మండలం తుక్కులూరు గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. గోసమరక్షణా సమితి సభ్యులకు సమాచారం అందటమే తడవుగా తుక్కులూరు గ్రామంలోని బైపాస్ సమీపంలో మూడు డి సి ఎం వాహనాలలో విచక్షణారహితంగా కుక్కి ఆవులను, లేక దూడలను తరలిస్తూ ఉండడంతో నిలువరించారు. సమాచారాన్ని పోలీసు శాఖ వారికి చేరవేశారు. హుటా హుటిన నూజివీడు రూరల్ సీఐ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ పోలీసు సిబ్బందితో కలసి సంఘటన స్థలం వద్దకు చేరుకున్నారు. అప్పటికే ఆవులను, లేగ దూడలను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులు పరారయ్యారు. హనుమాన్ జంక్షన్ వైపు నుండి తరలిస్తున్నట్లుగా సమాచారం వచ్చినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఉన్నతాధికారుల ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రం పాల్వంచలో ఉన్న గో సంరక్షణ శాలకు తరలించినట్లుగా పోలీసులు తెలియజేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ సీఐ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ లు వివరిస్తున్నారు.

## సమాజ హితుడు.. పాత్రికేయుడు..

### ఐడిజేఎన్ విశాఖ సభలో ఎడిసిపి గంగాధరం

విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి: సమాజ హితుడు పాత్రికేయుడని విశాఖ నగర క్రైమ్ ఏ డి సి పి గంగాధర్ పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ (ఐడిజెఎన్) విశాఖ చాప్టర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. తొలిత ఆయన అతిధులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అనంతరం ఏడాది క్రితం మృతి చెందిన దళిత సీనియర్ జర్నలిస్ట్ దుర్గారావు, ఇటీవల మృతి చెందిన దళిత వీడియో జర్నలిస్ట్ చిన్నలకు నివాళులు అర్పించి వారి ఆత్మ శాంతి కోసం విశాఖ దళిత జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ నగర క్రైమ్ ఏ డి సి పి గంగాధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా సమాజ హితం తో పాటు వ్యవస్థల క్రమబద్ధీకరణకు కృషి చేయాలని కోరారు. సమాజంలో నేటికీ కూడా అడుగడుగునా నిరాదరణకు, వివక్షతకు గురవుతున్న దళిత జాతి చైతన్యం కోసం రాష్ట్రవ్యాప్త దళిత జర్నలిస్టులు ఐక్యం కావడం శుభ పరిణామం అన్నారు. మరో అతిథిగా పాల్గొన్న మెరైన్ డిఎస్పి కాళిదాసు మాట్లాడుతూ దళిత సమస్యల పరిష్కారం అనేది ఐక్యంతోనే సాధ్యమవుతుందన్నారు. దళిత జర్నలిస్టు ఐక్యతతో ముందుకు సాగాలని దళిత సమాజాన్ని చైతన్యపరిచి అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు. ఐడి జయన్న రాష్ట్ర అధ్యక్షులు తంగేటి నానాజీ (నాని) మాట్లాడుతూ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ విధి విధానాలను, లక్ష్యాలను వివరించారు. దళిత జర్నలిస్టు హక్కుల సాధనకై జర్నలిస్టులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐడి జేఎన్ విశాఖ జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ధనుష్, ఆనంద్, కోశాధికారిగా రవిబాబు, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, శేషు, సహాయ కార్యదర్శిగా గిరి వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని అతిధులు అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు లూధర్ బాబు, నవీన్, ప్రముఖ వైద్య నిపుణులు రమేష్ బాబు, ఏఎంఎల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్.. ఐ డి జే ఎన్ సభ్యులు సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ, బంటయ్య, చంద్రమోహన్, రతన్ రాజ్, సైమన్, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్లయినా అమలు కాని విభజన హామీలు

(మొదటి పేజీ తరువాయి)

తాను ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే 2020 జూన్ నాటికే పోలవరం పూర్తయ్యేదని, ఇప్పుడు పూర్తికావడానికి ఎన్నాళ్లు పడుతుందో తెలియని దుస్థితి ఉందని, దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సిగ్గులేకుండా ప్రాజెక్టు మొదటి దశను 2025 నాటికి పూర్తిచేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ప్రతి ఏటా జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని తాను జరిపానని, ఇప్పుడు కనీసం రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు కూడా చెప్పలేని దుస్థితిలో సిఎం జగన్ ఉన్నారని విమర్శించారు. సంక్షేమం, అభివృద్ధి ప్లస్ తాను ప్రకటించిన మేనిఫెస్టోను బిసి బెల్‌బాత్, పులిహోరతో పోల్చారని, వీటిలో ఒకటి రుచిగా ఉంటుందని, మరొకటి పౌష్టికాహారం ఇస్తుందని తెలిపారు. దీని అర్థం మేనిఫెస్టో బాగుందని జగనే ఒప్పుకున్నారని చెప్పారు.

## గురు ఆదిత్య ప్రైవేట్ పాఠశాలకు గుర్తింపు రద్దు

దాచేపల్లి ప్రజాపాలన ప్రతినిధి: దాచేపల్లి మండలంలో ఉన్న గురు ఆదిత్య ప్రైవేట్ పాఠశాలను ఈ విద్యా సంవత్సరం రద్దు చేయబడినది . కనుక మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించవద్దని మండల విద్యాధికారి తెలియజేసారు.

## డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



చందర్లపాడు జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని ముప్పాళ్ళ గ్రామంలోరూ డ్రైనేజి నిర్మాణ పనులు, కలవర్టు ని ర్మాణ పనులు, సులభ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శం ఖుస్థాపన చేశారు. శివాలయం వద్ద నుండి వాగు వర కు రూ. 8 లక్షల అంచనావ్యయంతో నూతనంగా ని ర్మించనున్న సీసీ డ్రైనేజీ నిర్మాణ ప నులకు, రూ. 10 లక్షల వ్యయంతో జగనన్న కాలనీ వ ద్ద కల్వర్టు నిర్మాణ పనులకు, రూ. 3 లక్షల అంచనా వ్యయంతో సచివాలయం-2 వద్ద సులభ్ కాంప్లెక్స్ ని ర్మాణ పనులకు శ్రీకారం చుట్టారుఈ సం దర్భంగా ఆ యన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో సమూల మార్పు లు గమనించవచ్చని, అభివృద్ధి కళ్లెదుట కనిపిస్తోం దన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెం దినప్పుడే రాష్ట్రంతో పాటు దేశం అభివృద్ధి చెందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నల్లాని అయ్యన్న, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లాని సాయి, మండల పార్టీ కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, బండారుపల్లి కపిల్, మార్తా శ్రీనివాస్, రావూరి వాసు పోపూరి మధు, మందలపు శ్రీను, వెంకట్రావు, చందు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ పాలెంలో ఘనంగా శ్రీనివాసుని కళ్యాణం



నరసాపురం, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం14 వ వార్షికోత్సవాల సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను గ్రామస్తులు అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం స్వామివారి ఆలయం వద్ద అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థప్రసాదాలను, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ బాబులు, ఆలయ ధర్మకర్త యర్రంశెట్టి వెంకట సూర్యనారాయణ, కూనపరెడ్డి చంటి, పాండు, యర్రంశెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు. ఆలయ పూజారి శ్రీనివాసు, రమణాచారి, అగ్నిహోత్రం రామకృష్ణలచే స్వామివారి కళ్యాణం వేడుకను ఘనంగా నిర్వహించారు.

## పట్టాభి సీతారామచంద్రస్వామివారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టమహోత్సవాలు



గోకవరం,ప్రజాపాలన జూన్ 2 : గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో ఈ నెల 10వ తేదీ ఉదయం ఏడు గంటల 34 నిమిషాలకు పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రామాలయ కమిటీ తెలియజేసింది. ఈ ప్రతిష్ట మహోత్సవాలు పురస్కరించుకుని ఏడో తేదీ సాయంత్రం 6 గంటల నుండి ఉత్సవాయజ్ఞ, స్వస్తివాచనం, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృతంగ్రహణం, అంకురార్పణ, నివేదన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి తెలియజేశారు. అదేవిధంగా 8వ తేదీ ఉదయం నుండి ద్వారతోరణ, ధ్వజకుంభఆరాధన, ప్రాతరారాదన, అర్చన, సేవాకాలం, చత్తుస్థానార్చన, అగ్ని ప్రతిష్ట, వేదాదిపారాయణములు, మూలమస్త్ర హెూమం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తొమ్మిదవ తేదీ ఉదయం నుండి ద్వారతోరణ, ధ్వజకుంభారాధన, ధాన్యాధివాసం, హెూమం, నివేదన, పూర్ణాహుతి, బలిప్రధానం కార్యక్రమాలు ఉంటాయన్నారు. పదవ తేదీ ఉదయం 5 గంటల నుండి ద్వారతోరణ, ధ్వజ కుంభారాధన, ప్రాతరారాదన, అర్చనా సేవా కాలం, విగ్రహ ప్రతిష్టానంతరం పూజకార్యక్రమాలతో పాటు మహాపూర్ణాహుతి, మహాకుంభప్రోక్షణ, శాంతికళ్యాణం జరుగుతాయని, అనంతరం తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు, ఆచార్య సన్మాన కార్యక్రమాలు, నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు పురస్కరించుకుని విశేష అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామస్తులు, భక్తులు, దాతలు విరాళాలతో విరాళాలతో ఆలయ నిర్మాణం జరిగిందని ప్రతిష్టా మహోత్సవాలకు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కమిటీ కోరింది.

## నూతన ట్రాక్టర్ ను నడిపిన శ్రీరామ్ చిన్నబాబు



వత్సవాయి జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి: పోలంపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి కాంతారావు నూతన ట్రా క్టర్ ను నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు తానే స్వయంగా నడిపి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో కిలారు వి శ్వనాథ్ (చిన్ని), మండపూడి శ్రీనివాసరావు , కట్ల ప్ర సాద్ , నెల్లూరి కాంతారావు, కమ్మంపాటి నాని, జాలా జి చింటు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూన్ 2 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో మిట్టగూడెంనకు చెందిన లాల్ మహమ్మద్ ఖాన్ కుమార్తె వివాహ వేడుకలో మాజీ శాసనసభ్యు లు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని నూతన దం పతులను ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో షేక్ మ దార్, షేక్ అక్బర్, షేక్ ఖాదర్, రామ్ నాయక్ తదిత రులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ యంత్ర సేవా పథకం

### రైతుల పక్షపాతి మన జగనన్న...

### నిన్న రైతు భరోసా... నేడు ఆధునిక యంత్ర పరికరాలు

### రైతాంగ సంక్షేమానికి వేల కోట్లు కేటాయిస్తున్న ప్రభుత్వం

### ట్రాక్టరు ను నడిపిన మంత్రి, ఎంపి, డిసిసిబి చైర్మన్, జాయింట్ కలెక్టర్ లు

### 'వైఎస్సార్ యంత్ర సేవా పథకం' మెగా మేళా 2.0 లో పాల్గొన్న హెూం మంత్రి, ఎంపీ భరత్ రామ్






ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: రాష్ట్రంలో నేడు రైతులు వ్యవసాయాన్ని నేడు పండుగగా జరుపుకోవడం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వల్లే సాధ్యం అయిందని హెూం మంత్రి డా తానేటి వనిత, ఎంపి మార్గని భరత్ రామ్ లు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం లాలా చెరువు ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన 'వైఎస్సార్ యంత్ర సేవా పథకం' మేగా మేళా-2.0 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హెూం మంత్రి తానేటి వనిత, ఎంపీ భరత్ రామ్ లతో పాటు జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ తదితరులు పాల్గొన్నారు. తొలుత సభ వేదిక సమీపంలో వున్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధి హెూం మంత్రి డా తానేటి వనిత మాట్లాడుతూ, గత పాలకుల సమయంలో వ్యవసాయాన్ని దండగా అంటే, జగనన్న ప్రభుత్వం గత నాలుగేళ్ల పాలనలో వ్యవసాయాన్ని పండుగగా చేసి, రైతులు సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. రైతులు సకాలంలో పంటలు వేసేందుకు తగిన సూచనలు సలహాలు ఇచ్చేందుకు గ్రామ స్థాయి లో అర్బికెలను ఏర్పాటు చేశారన్నారు. ముందస్తుగా ఖరీఫ్ సాగు నీటిని విడుదల చేయడం ద్వారా అక్టోబర్, నవంబర్ నెలలో వచ్చే తుఫానులు, వరదల బారిన పంటలు పడకుండా పంటను రక్షించడం సాధ్యం అయిందన్నారు. ముందు గాపంట వెయ్యడం తో సకాలంలో నూర్పిడి చేసి కొనుగొలు కు ఆస్కారం కలిగిందని మంత్రి తెలిపారు. అర్బికే ద్వారా మెరుగైన వ్యవసాయ పద్ధతులు, అనుబంధ యంత్ర పరికరాలు అందిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి దక్కిందన్నారు. పార్లమెంట్ సభ్యులు మార్గని భరత్ రామ్ మాట్లాడుతూ జిల్లాలో 166 సి హెచ్ సి గ్రూపులకు రూ.5.96 కోట్లు విలువజేసే 103 ట్రాక్టర్లు, 15 హార్వర్స్ గల 15 వ్యవసాయ యంత్ర పరికరాలను న అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. . ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ భరత్ మాట్లాడుతూ కొందరు అమలుకు నోచుకోని శుష్క వాగ్దానాలు ఇన్తున్నారని పేర్కొన్నారు . గతంలో కూడా ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయని విషయాన్ని రైతులు, ప్రజలు గ్రహించాలని ఎంపి తెలిపారు. దివంగత వైఎస్ఆర్ రైతులకు ఉచిత విద్యుత్తు ప్రకటిస్తే , విద్యుత్ తీగలు బట్టలు ఆరేసుకోవడానికి తప్పిస్తే మరిదేనికీ పనికిరావన్న మాటలను ఈ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. వ్యవసాయ అధికారంలోకి వచ్చాక జగనన్న పేదలకు అందజేసే సంక్షేమ పథకాలపైనా అనేక విమర్శలు గుప్పించారని ఎంపీ భరత్ రామ్ అన్నారు. ఎలాగైనా అధికారం లోకి రావడం కోసం శుష్క వాగ్దానాల మేనిఫెస్టో చూస్తే అవగతం అవుతోందని అన్నారు. జగనన్న ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు కాపీ చేస్తున్నట్లు ఆరోపించారు. సీఎం జగన్ మాట ఇచ్చారంటే అమలు చేస్తారనే విషయం ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. గత పాలకులు ఇచ్చిన వాగ్దానాలలో ఎన్ని అమలు చేశారు, ఎంత వరకూ నెరవేర్చారో ప్రజలు గ్రహించాలని కోరారు. ప్రతిపక్ష నేత రైతులకు సంవత్సరానికి రూ.20 వేలు ఇస్తాననడం పచ్చి మోసపూరిత ప్రకటన అన్నారు. సీఎం జగనన్న రైతు భరోసా ను గత నాలుగేళ్లుగా రైతుల ఖాతా రూ.13,500 లు ఇస్తున్నారని, ఆమేరకు ఈ ఏడాది తోలి విడత గా రూ.7500 వైయస్ఆర్ భరోసా, పిఎం కిసాన్ యోజనా కింద జూన్ ఒకటిన జమ చేసినట్లు తెలిపారు. అలాగే వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రూ.129 కోట్లు సబ్సిడీ మొత్తాన్ని రైతుల బ్యాంకు అకౌంట్స్ ద్వారా ట్రాక్టర్లు, రైతులకు ఉపయోగపడే వివిధ పరికరాలను అందజేస్తున్నారని ఎంపీ భరత్ తెలిపారు. గుంటూరు జిల్లాలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో పవాహనాలు పంపిణీ అవుతున్నట్టు ఎంపీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు, రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, సభ్యుడు తేజా, జేసీ ఎన్ తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సీ యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ . మాధవరావు, స్థానిక నేతలు పాలిక శ్రీను, గిరజాల బాబు తదితరులు పాల్గొన్నారు

# ముందు నిన్ను చూసుకో..

### ఆ తరువాత ఇంటికి రెండు ఉద్యోగాల సంగతి..

### ఆ రెండు ఉద్యోగాలూ లోకేష్, దత్త పుత్రులకేమో..

### చంద్రబాబుపై ఎంపీ భరత్ సెటైర్లు

### మహానాడులో బాబు డ్రామా రక్తి కట్టలేదు

### టీడీపీ మేనిఫెస్టో..కాపీ పేస్టు..

### నాలిక గీసుకునేందుకు కూడా పనికి రాదు



రాజమండ్రి: ప్రజాపాలన ప్రతినిధి : నీకో ఉద్యోగం లేదు..ఇంటికి రెండు ఉద్యోగాలా..అంటే సొంత పుత్రుడు లోకేష్, దత్త పుత్రుడు పవన్ కూ ఇస్తారేమో'..అంటూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ సెటైర్లు వేశారు. లేనిపోని హామీలతో ప్రజలను వంచించి గద్దె నెక్కాలనుకుంటే అది బాబుకు భ్రమేనని అన్నారు. శుక్రవారం స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ భరత్ మాజీ సీఎం చంద్రబాబుపై ఒక రేంజ్ లో ఫైర్ అయ్యారు. మహానాడు పేరుతో మాయగాడు, మోనగాడు డ్రామాలు రక్తి కట్టలేదన్నారు. డ్రామాల చంద్రబాబు వాగ్దానాలను వినీవినీ జనానికి బోరు కొట్టిందని..హామీలే తప్ప ఒకటీ ఆచరణలో పెట్టడని అనుభవపూర్వకంగా జనం గ్రహించారన్నారు. మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో.. కాపీ పేస్ట్ అని, తెలంగాణా, కర్ణాటక, ఏపీ రాష్ట్రాలలో ఆయా పార్టీల మేనిఫెస్టోలను కాపీ చేసి మహానాడులో పేస్ట్ చేస్తే జనం గ్రహించలేరా అని ప్రశ్నించారు. రెండో మేనిఫెస్టో తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ ప్రకటించే మేనిఫెస్టోలో మరో నాలుగైదు తీసుకొచ్చి ఇక్కడ చంద్రబాబు వదులుతారని ఎద్దేవా చేశారు. సొంత ఆలోచన, సొంత సామర్థ్యం లేని చంద్రబాబు నోటికొచ్చినట్టు వాగ్దానాలిచ్చేస్తే ప్రజలు ఎలా నమ్ముతారని ఎంపీ భరత్ ప్రశ్నించారు. గత 2014 ఎన్నికలలో ఏకంగా 640 వాగ్దానాలిచ్చేసి, నెగ్గిన తర్వాత ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయకపోవడం వల్లే 2019 ఎన్నికలలో ఈ రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. నది దాటే వరకూ ఓడ మల్లన్నా, ఓడ దాటాక బోడి మల్లన్న అనే రకం ఈ చంద్రబాబు నైజామని అన్నారు. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి..ఎలాగైనా గద్దె నెక్కాలని చంద్రబాబు ఉబలాట పడుతున్నాడని, వాస్తవంలో అది అయ్యే పనికాదన్నారు. సీఎం జగన్ పేదల పెన్నిధి అని, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సుమారు రెండు లక్షల కోట్లకు పైగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇటువంటి సంక్షేమ పథకాలు ఏ ఒక్కటీ అమలు చేయకుండా ఎంత సేపూ దోచుకో, దాచుకో అనే పనిలో రాష్ట్రాభివృద్ధిని విస్మరించారని అన్నారు. మేనిఫెస్టోల సంగతి అటుంచి..ముందు నిన్ను జనం గెలిపిస్తారో లేదో చూసుకుంటే సరి..నీకంటూ ఒక ఉద్యోగం జనం ఇవ్వాలి కదా అంటూ చంద్రబాబు నుద్దేశించి ఎంపీ భరత్ చురకలు వేశారు. ఈ సమావేశంలో నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, సంకిస భవానీ ప్రియ, పాలిక శ్రీను, రావిపాటి రామచంద్రరావు, మార్గాని నురేష్, మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, పీతా రామకృష్ణ, ఆచంట అనసూయ, అన్నపూర్ణ రాజు మార్తి నాగేశ్వరరావు, దుంగా మంగ, ఉల్లూరి రాజు, గుత్తుల భాస్కర్, అందనావల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెల్లెంపూడి నుండి నూతక్కి బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే...



మంగళగిరి ప్రజాపాలన ప్రతినిధి : మెల్లెంపూడి – నూతక్కి గ్రామాల మధ్య రెండు కిలోమీటర్ల మేర విస్తరించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు. రూ. 2.5 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించి బీటీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆర్కే కాంట్రాక్టర్ ను కోరారు. బిటి రోడ్డు పూర్తయిన తర్వాత ముఖద్వారం ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత ఊరి శివారులో రోడ్డు వెంబడి విద్యుత్తు స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఊహించని విధంగా మెల్లెంపూడి–నూతక్కి గ్రామాల కు అనుసంధానంగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల తమకు ఇబ్బందులు తొలిగిపోయాయని, ప్రయాణం సులభతరం అవుతుందని రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్

రూపాయి పెట్టుబడి లేకుండా...
భాగస్వాములు అవ్వండి...

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా, కొన్ని వర్గాలు,కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన, 3 ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలను ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే OC లలోని అభ్యుదయ వాదులు , బీసీ, ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం,మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు,
బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"

అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని ,ప్రజాపాలన తెలుగు దినపత్రిక ను మండలాల వారీగా పెట్టుబడి లేకుండా 60 % - 40% నిష్పత్తిలో పాట్నర్ షిప్ ఇస్తుంది. మీ మీ ప్రాంతం లో 100 లేదా 50 పేపర్లు చొప్పున తీసుకొని పార్ట్నర్‌గా చేరి మీ ప్రాంతంలో పత్రికాధిపతిగా ఆదాయంతో పాటు ఎనలేని గౌరవాన్ని పొందండి.

వివరాలకు ఈ క్రింది నంబర్లలో సంప్రదించండి.
8886022523,9000621111,9948725373

# ట్రిపుల్ ఐటీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



నూజివీడు, జూన్ 02, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు, ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలలో ప్రవేశాలకు 2023–24 విద్యా సంవత్సరానికి ఆర్జియుకేటి అడ్మిషన్ నోటిఫికేషన్ శనివారం విడుదల చేస్తునట్లు ఛాన్స్ లర్ కే.సి.రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ది.03-06-2023 వ తేదీన రాష్ట్రంలో ఉన్న నాల్గు ట్రిపుల్ ఐటీలకు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేస్తునట్లు తెలిపారు. జూన్ 4 నుండి 26 వరకు ఎపి ఆన్లైన్ కేంద్రాల ద్వారా ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుదన్నారు. నూజివీడు క్యాపస్ లో జులై 5 నుండి 9 వరకు ప్రత్యేక కేటగిరిల ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందన్నారు. ఎంపికైన 4,400 విద్యార్థులకు జూలై మూడో వారంలో సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేపట్టతారని, జూలై 13 న ఫలితాలు ప్రకటిస్తారన్నారు. ఆగష్టు ఒకటవ వారంలో తరగతులు ప్రారంభమౌతాయన్నారు. ఎంపిక జాబితా విడుదల తేదీ కౌన్సిలింగ్ తేదీలతో సహా వివరణాత్మక నోటిఫికేషన్ యూనివర్సిటీ వెబ్సైట్ www.rgukt.in లో ఉంచబడుతుందన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 03, జూన్ 2023

## నాలుగేళ్ల పాలనంతా విధ్వంసం, అరాచకత్వమే

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ప్రమాణ స్వీకారం వేదిక నుంచే, ఆరు నెలల్లో అద్భుతాలు సృష్టిస్తానని, బ్రహ్మాండం బద్దలు చేస్తానని ఆయన ప్రజలకు వాగ్దానం చేశారు. ఆరు నెలలు కాదు కదా నాలుగేళ్లు పూర్తయ్యే సమయానికి కూడా ప్రగతి దిశగా రాష్ట్రం ఒక్కటంటే ఒక్క అడుగు వేయలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడకపోగా పాతాళానికి దిగజారింది. ఈ నాలుగేళ్లుగా ప్రభుత్వం ఓవర్‌డ్రాఫ్ట్‌ల మీదే బండి నడిపింది. ఈ నాలుగేళ్ల పాలనలో ఒక్క ఆర్థిక రంగం కాక, మిగిలిన వ్యవస్థలన్నీ బాగున్నాయా? అంటే– ఆఖరికి సొంత పార్టీ శ్రేణుల నుంచి కూడా ఔననే సమాధానం రావడం లేదు. ఏ రంగానికి ఆ రంగం, ఏ వ్యవస్థకు ఆ వ్యవస్థ దినదినం దిగజారి ఆఖరి మెట్టుకు చేరుకున్నాయి. శాంతిభద్రతల పరిస్థితి గురించి అయితే చెప్పనే అక్కర్లేదు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దేవాలయాలపై దాడులు, విధ్వంసాలు చోటుచేసుకున్నాయి. పవిత్ర క్షేత్రమైన తిరుమలలో కూడా గంజాయి, మద్యం యధేచ్ఛగా లభ్యమౌతున్నాయి. రాష్ట్ర ప్రగతికి అత్యంత కీలకమైన పారిశ్రామిక రంగం పురోగమించడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి శాంతిభద్రతలు కీలకం. కానీ, జగన్‌రెడ్డి పాలనలో అరాచకత్వమే రాజ్యమేలుతోంది. ఆయన పాలన ఆరంభించడమే విధ్వంసం, కూల్చివేతతో మొదలు పెట్టారు. రాజకీయ కక్ష సాధింపుకు అంకురార్పణ చేశారు. ప్రజావేదిక కూల్చివేతతో ఆరంభించిన ఆయన విధ్వంస పాలన నాలుగేళ్లుగా అలాగే కొనసాగుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి పునాదిగా నిలుస్తుందని అంతా ఆశించిన అమరావతిని నిర్వీర్యం చేశారు. అధికార వికేంద్రీకరణ అంటూ మూడు రాజధానుల పేరిట అభివృద్ధి ఆశలను ఆర్పేశారు. నేటికీ రాష్ట్రం రాజధాని లేకుండా నిర్భాగ్యంగా మిగిలిపోయింది. రివర్స్ టెండర్ల పేరుతో ప్రగతికి హోలిడే ప్రకటించారు. పోలవరం సహా గత ప్రభుత్వం మొదలుపెట్టిన ప్రాజెక్టుల నిర్మాణం ఎక్కడికక్కడే నిలిచిపోయింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పునాదిగా నిలిచే అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు. జగన్ స్వయంగా దావోస్ వెళ్లి ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్నా ఒక్క రూపాయి పెట్టుబడులు రాలేదు. ఇక ప్రశాంతతకు మారుపేరైనా కోనసీమలో జగన్ సర్కార్ పెట్టిన రాజకీయ, కుల చిచ్చు కోనసీమ సరిహద్దులు దాటిపోయి కాల్చేస్తోంది. ఒక్క కోనసీమ అనేమిటి రాష్ట్రం అంతటా జగన్ సర్కార్ కాష్టం రగిల్చింది. అధికార పార్టీ ఎమ్మెల్సీ తన కారు డ్రైవర్‌ను హత్య చేసి శవాన్ని స్వయంగా డోర్ డెలివరీ చేసినా, ఒక మంత్రి ఇంటిని సొంత పార్టీ(వైసీపీ) మూకలు తగులపెట్టినా చర్యలు లేవు. ఇక వైసీపీ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే నవరత్నాలు నవ్వులపాలవుతున్నాయి. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఓటు బ్యాంకు సృష్టించుకునే దురాలోచనతో సంక్షేమ పథకాలకు అనవసరమైన ప్రాధాన్యం ఇచ్చింది. ఆదాయ మార్గాల విషయాన్ని పూర్తిగా విస్మరించి అభివృద్ధిని అటకెక్కించి, అప్పులు చేసి మరీ, సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసింది. అయినా హామీలు అరకొరగానే అమలయ్యాయి. వివిధ సంక్షేమ పథకాల కింద కుటుంబానికి, ఏడాదికి రూ. మూడు నుంచి ఐదు లక్షలు ప్రయోజనం చేకూరుస్తామని జగన్ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేశారు. అది జరగకపోగా గత ప్రభుత్వ హయాంలో అమలైన, అన్న క్యాంటీన్లు మొదలు విదేశీ విద్యాపథకం వరకూ అనేక పథకాలను జగన్‌రెడ్డి ప్రభుత్వం అటకెక్కించేసింది. ఇంకొన్ని పథకాలకు అర్హతలను కుదించి, అర్హుల సంఖ్యలో కోత విధించి భారాన్ని తగ్గించుకుంది. అందుకే జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలన పట్ల అన్ని వర్గాలలోనూ అసంతృప్తి పెల్లుబుకుతోంది. ఈ మాట రాజకీయ ప్రత్యర్థులు కాక వైసీపీ శ్రేణులే చెబుతున్నాయి. జగన్ పాలనలో అధికారుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది. ఈ నాలుగేళ్ల కాలంలో జగన్ సర్కార్ అధ్వాన నిర్ణయాలను అమలు చేసి కోర్టుల చేత అక్షింతలు వేయించుకోని అధికారి లేడంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. తాజాగా ఇద్దరు ఉన్నతాధికారులకు నెల రోజులు జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ ఏపీ హైకోర్టు తీర్పు చెప్పింది. ఇందుకు వారు కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడమే కారణం. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి వారిని పూర్తిస్థాయిలో మోసం చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదోవ పట్టించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించడంలోనూ, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలోనూ వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. రైతు భరోసా కేంద్రాలు రైతు దగా కేంద్రాలుగా మారాయి. ఈ నాలుగేళ్లలో చార్జీలు, పన్నులు విపరీతంగా పెంచారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పేదవారు మరింత పేదవారయ్యారు. విద్యారంగ విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ లోపభూయిష్టమైనవే. గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించకపోగా, కేంద్రం ఇచ్చిన నిధులను సైతం పంచాయతీల అనుమతి తీసుకోకుండానే లాగేసుకున్నారు. ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం కేవలం ఇసుక, మద్యంపైనే ఆధారపడిందంటే రాష్ట్రంలో పాలన ఏ విధంగా కొనసాగుతుందో ఊహించుకోవచ్చు. ఇక జగన్ సర్కార్ ఇచ్చిన ఎన్ని జీవోలను కోర్టులు తప్పుపట్టాయో లెక్కే లేదు. మొత్తంగా జగన్ నాలుగేళ్ల పాలన అన్ని విధాలుగా అధ్వానంగా ఉంది. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది.

# దక్షిణాది దారి చూపుతుంది...





విధ్వంసకర విధానాలు, ప్రజా వ్యతిరేక చర్యలు, మతతత్వ ఎజెండాతో ముందుకు సాగుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తయింది. తొమ్మిదేళ్లుగా దేశాన్ని తప్పుడు మార్గంలో నడిపించిన తర్వాత ... మత సామరస్యాన్ని, సమాఖ్య విధానాన్ని, దేశ శ్రేయస్సును తిరిగి పొందాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా వుంది. ఈ నేపథ్యంలో దేశ పరిస్థితులకు సంబంధించిన అనేక అంశాలపై... ఐఐటి ముంబై బయో మెడికల్ ఇంజనీరింగ్ విశ్రాంత ఆచార్యుడు, రచయిత, సామాజిక పరిశీలకుడు డా.ఎ.రామ్ పునియాని...'దేశాభిమాని' పత్రికకు తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ వివరాలు...

నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. మోడీ తొమ్మిదేళ్ల పాలనను ఎలా అంచనా వేయాలి?

2014లో స్పష్టమైన మెజారిటీతో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, మతపరమైన ఎజెండాను అమలు చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని ఈ ప్రభుత్వం హిందుత్వ జాతీయవాదంపై ఆధారపడి ఉంది. దేశంలోని మెజారిటీ ప్రజలకు హాని కలిగించే అనేక నిర్ణయాలు ఉన్నాయి. కాశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలు కల్పించే ఆర్టికల్ 370ని తొలగించడం, పౌరసత్వ సవరణ చట్టం అమలు వంటివి ఇందుకు ఉదాహరణలు.

మరొకటి క్రోనీ క్యాపిటలిజంతో కూడిన ఆర్థిక విధానాలు. ఇందుకు అదానీ వ్యవహారం ఒక ఉదాహరణ మాత్రమే. మోడీ పాలనలో ఇలా గుత్తాధిపత్యం వేళ్లూనుకుని... ధనికులు మరింత ధనవంతులుగా, సామాన్యులు మరింత పేదలుగా మారే పరిస్థితి పెరిగిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక పేర్కొంది. పేదరికం రేటు పెరుగుతోంది. ధరలు చుక్కలనంటుతున్నాయి. మహిళలు, దళితులు, గిరిజనులు, మతపరమైన మైనారిటీలపై అఘాయిత్యాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తొమ్మిదేళ్లుగా మోడీ దేశాన్ని ఇదే తప్పుడు మార్గంలో నడిపించారు.

మోడీ ప్రభుత్వంలో నోట్ల రద్దు కీలకమైన చర్య. ఈ సమయంలోనే కోవిడ్ మహమ్మారి సమస్య వచ్చిపడింది. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం ఎలా వ్యవహరించింది?

నోట్ల రద్దు, కోవిడ్ మహమ్మారి...ఈ రెండు సమస్యలు తలెత్తినప్పుడు మోడీ ప్రభుత్వం అత్యంత దారుణంగా వ్యవహరించింది. నోట్ల రద్దు పెద్ద తప్పు అని తేలింది. నోట్ల కోసం క్యూ లైన్లలో నిలబడి దాదాపు 600 మంది చనిపోయారు. నల్లధనాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో నోట్ల రద్దును అమలు చేశారని, ఆ తర్వాత అది రెండింతలు పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయి. రూ.2000 నోట్లను భారీ అంచనాలతో ప్రవేశపెట్టారు. కానీ ఇప్పుడు వెనక్కి తీసుకున్నారు. ఇవన్నీ ప్రధాని చొరవతో తీసుకున్న నిర్ణయాలే. ఇప్పుడు అది పెద్ద వైఫల్యం అని జనం నమ్ముతున్నారు. మహమ్మారిపై పోరాటంలో కేరళ తీసుకుంటున్న చర్యలు ఎవరికైనా ఆదర్శంగా నిలుస్తాయి. అయితే, దేశంలో లాక్‌డౌన్ ప్రకటించినప్పుడు, మోడీ ప్రజలకు మొత్తం ఆరు గంటల సమయం మాత్రమే ఇచ్చారు. చాలా చోట్ల ప్రజలు ఒంటరిగా ఉన్నారు. రైల్వే ట్రాక్ వెంబడి నడుచుకుంటూ తమ స్వంత ఊళ్లకు వలస వెళ్లిన అత్యంత దయనీయ దృశ్యం మనం చూశాం. దేశంలోని సామాన్యులకు హృదయ విదారకమైన అనుభవాలు ఎదురయ్యాయి.

దేశంలో మైనారిటీలు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీన్ని ఎలా అంచనా వేస్తారు?

ఇప్పుడు మైనారిటీలు ప్రతి రోజూ హింసను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. షాహీన్‌బాగ్ సమ్మె తర్వాత వారి మీద తప్పుడు కేసులు బనాయించడం, జైళ్లలో కుక్కడం సర్వసాధారణం అయిపోయింది. ఉమర్ ఖలీద్‌తో సహా చాలా మంది జైలులో ఉన్నారు. గొడ్డు మాంసం తిన్నందుకు పేద ప్రజలను గోరక్షక గుంపులు కొట్టి చంపిన ఘటనలున్నాయి. మరోవైపు, విద్వేషపూరిత ప్రచారం నిరంతరం కొనసాగుతోంది. అయితే ఇటువంటి ప్రచారానికి పాల్పడే అనురాగ్ ఠాకూర్, పర్వేష్ వర్మ, కపిల్ శర్మ వంటి వారిపై కేసు లేదు. జైలు శిక్ష కూడా లేదు. రాజ్యం తమతో ఉందని, మైనారిటీలపై దాడి చేయడానికి, ప్రాణాలు తీయడానికి లైసెన్స్ ఉందని సదరు విద్వేష ప్రచారకులు భావిస్తున్నారు. ఒక వర్గం క్రైస్తవులు బిజెపితో సాన్నిహిత్యాన్ని కొనసాగిస్తున్నప్పటికీ... క్రైస్తవులకు కూడా పెను ముప్పు పొంచి ఉంది. క్రైస్తవ ప్రార్థనా స్థలాలపై దాడులు జరుగుతున్నాయి. మణిపూర్, నాగాలాండ్‌లో క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయి. దేశ రాజధానిలో సైతం క్రైస్తవ చర్చిలకు నిప్పు పెట్టారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండానే కొందరు బిషప్ లు బిజెపికి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.

దేశమంతటా మతతత్వం విస్తరిస్తున్న సమయంలో 'కేరళ స్టోరీ' వంటి చిత్రాలను రూపొందించారు. దీనికి ప్రధాని మద్దతు కూడా వుంది. లౌకిక కేరళ రాష్ట్రాన్ని అవమానించడానికి, అబద్ధాలను వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారు...!

ఆ సినిమా వెనుక రెండు లక్ష్యాలున్నాయి. కేరళలో బిజెపి అంత తేలికగా గెలవలేదని దానికి అర్థమైపోయింది. అందుకే కేరళను ఉగ్రవాద కేంద్రంగా చిత్రించడం ఈ సినిమా ప్రాథమిక లక్ష్యం. మరొక అంశం ఏంటంటే, ముస్లింలు జిహాద్‌ను ప్రేరేపిస్తున్నారని, యువతులను ఐసిస్ వైపు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పడం. 'కాశ్మీర్ ఫైల్స్' ఈ విధంగా రూపొందించబడిన మరొక చిత్రం. గోవా ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ దీనిని నిర్దిష్ట లక్ష్యాలతో తీసిన చిత్రంగా నిర్ధారించింది. 'కేరళ స్టోరీ'ని కూడా ఇదే తరహా చిత్రంగా వర్గీకరించవచ్చు. తప్పుడు సమాచారం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. లవ్ జిహాద్‌కు చెందిన 32,000 మంది హిందూ బాలికలు ఐసిస్ లోకి రిక్రూట్ అయ్యారని సినిమా చెబుతోంది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం కేరళ నుంచి మొత్తం ఆరుగురు ఐసిస్‌లో చేరారు. వారిలో ముగ్గురు ముస్లింలు కాగా ఇద్దరు క్రైస్తవులు. హిందూ సమాజానికి చెందిన ఒక మలయాళీ మాత్రమే ఐసిస్ వైపు ఆకర్షితులయ్యారన్న కేంద్ర ప్రభుత్వ సమాచారం అందించకుండానే నకిలీ లెక్కలు తేల్చే ప్రయత్నం చేస్తున్నారు. 'కాశ్మీర్ ఫైల్స్' తరహా లోనే ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నేతలు 'కేరళ స్టోరీ'ని సమర్థిస్తున్నారు. దీనికి ప్రధాని కూడా మద్దతు పలుకుతున్నారు.

గిరిజన సామాజిక వర్గానికి చెందిన మహిళను రాష్ట్రపతిని చేశామంటూ గొప్పగా ప్రచారం చేసుకున్నారు. అయితే పార్లమెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని దూరంగా ఉంచే పరిస్థితి నెలకొంది. దీనికేమంటారు?

పార్లమెంట్ ప్రారంభోత్సవం గురించి మాట్లాడే ముందు రామ మందిర నిర్మాణం గురించి చర్చించుకోవాలి. ఒక లౌకిక దేశంలో ఆలయ నిర్మాణ ప్రారంభోత్సవాలకు ప్రధాని వెళ్లకూడదు. రామ మందిరం విషయంలో అది ఉల్లంఘించబడింది. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌ని కూడా ఆహ్వానించారుగానీ...రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను పక్కన పెట్టారు. అసలు కారణం ఆయన దళితుడు కావడమే. ఇలాంటి మతపరమైన వేడుకల్లో దళితులు ఉండరాదన్న ఆర్‌ఎస్‌ఎస్ వైఖరి అలా నెరవేరింది. ఇది ఆర్‌ఎస్‌ఎస్ సొంత ఎజెండా అని...దళిత, గిరిజన సంఘాలు వారికి కేవలం ప్రచారాంశాలు మాత్రమేనని ఈ చర్యలు రుజువు చేస్తున్నాయి. పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని దూరంగా ఉంచడం ద్వారా ఈ విషయం మరింత స్పష్టంగా వెల్లడైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గిరిజన వర్గానికి చెందినవారు.

దీన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీలు ఒక్కటయ్యాయి. 21 రాజకీయ పార్టీలు కేంద్రం చర్యను విమర్శించాయి. మరోవైపు 14 పార్టీలు ప్రభుత్వం వెంట ఉన్నాయి. బిజెపి కి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఏకం కావడం విశేషం. కర్ణాటకలో ఇది ఫలించింది. ఇది మంచి పరిణామం.

కేరళలో బిజెపికి ఒక్క సీటు కూడా లేదు. తమిళనాడులోనూ బిజెపి ఆ దరిదాపుల్లో లేదు. బిజెపిని అడ్డుకునేందుకు దక్షిణ భారతం ప్రయత్నిస్తోందని భావిస్తున్నారా?

మతపరమైన అంశాల పట్ల కేరళ ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడం ఇందుకు మరో కారణం. తమిళనాడులో ద్రవిడ, పెరియార్ ఉద్యమాలు ఉన్నాయి. ఈ వాతావరణం బిజెపిని దూరం చేస్తుంది. కర్ణాటకలో మత ప్రాతిపదికన చీలికలు పెట్టే ప్రయత్నాన్ని ప్రజలు ఓడించారు. 'ఆపరేషన్ కమల్'కు కూడా వీలు లేని విధంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. దక్షిణ భారతదేశం దేశానికి మార్గదర్శకంగా మారుతుందని ఈ పరిణామం తెలియజేస్తోంది.

బిజెపి వ్యతిరేక వాతావరణాన్ని పెంచేందుకు కిసాన్ లాంగ్ మార్చ్, రైతుల సమ్మె దోహదపడ్డాయంటారా?

ఈ వాతావరణాన్ని కాపాడుకుంటూ కలిసికట్టుగా ముందుకు సాగితే దేశంలో శుభవార్త వినవచ్చు.

# బాలలంతా బడికి



ప్రపంచ బాలల స్థితిగతుల గురించి, వారి జీవితాలను మెరుగు పరిచే ప్రక్రియ గురించి ఆలోచించే ఏకైక అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్య సమితి (యుఎన్ఓ) అనుబంధ సంస్థ యునిసెఫ్. ఆకలి, దారిద్ర్యం, అనారోగ్యంతో బాధపడుతున్న బాలలు అన్ని దేశాల్లో ఉన్నారు. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలో ప్రతి దేశంలో ఉన్నారు. ఆకలి, దారిద్ర్యంతో పాటు వెట్టిచాకిరి కూడా బాల్యాన్ని బాధ పెడుతూనే ఉంది. ఆ విధంగా ఇవి బాలల హక్కుల్ని హరిస్తున్నాయి. అయితే యుఎన్ఓ చొరవతో వివిధ దేశాలు బాలలు స్థితిగతుల గురించి సందర్భాన్ని బట్టి ఆలోచిస్తున్నాయి, స్పందిస్తున్నాయి కూడా. జూన్ 1వ తేదీన 'అంతర్జాతీయ బాలల దినోత్సవం' నిర్వహించాలని గుర్తించడం ద్వారా బాలల భవితకు భరోసా ఇచ్చిందని చెప్పవచ్చు.

1948వ సంవత్సరంలో జరిగిన "ప్రపంచ మహిళా సమాఖ్య" అంతర్జాతీయ సమావేశంలో ప్రతి సంవత్సరం జూన్ ఒకటవ తేదీన "అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానంపై సుమారు వందకు పైగా దేశాలు సంతకం చేశాయి. అప్పటి నుండి ఆరోజున "అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని" నిర్వహిస్తున్నారు. 1989 సంవత్సరంలో అంటే సుమారు 41 సంవత్సరాల తరువాత యుఎన్ఓ సమక్షంలో సభ్య దేశాలు (భారత్ కూడా) బాలలకు ఏ కష్టం రాకుండా చూసుకుంటామనే భరోసాతో కూడిన ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందం ప్రకారం ఆయా దేశాల ప్రభుత్వాలు, బాలలను అన్ని విధాలా ఆదుకోవాలి. ముఖ్యంగా పౌష్టికాహారం, విద్య, బట్టలు, నిత్యావసరాలను ఆయా దేశాల ప్రభుత్వాలు తప్పనిసరిగా కల్పించాలి. అయితే సంపన్న దేశాలు కూడా కేవలం బాలల్లో ముప్పాతిక శాతానికి మాత్రమే తిండి, బట్ట కల్పించగలుగుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశాలు ముఖ్యంగా లాటిన్ అమెరికా దేశాలు, భారతదేశం బాలల్ని దారిద్ర్యం, ఆకలి భాదల నుంచి విముక్తి కల్గించ లేకపోతున్నాయి.

ఒక అంచనా ప్రకారం ప్రపంచంలో 80 శాతం బాలలు కటిక దారిద్ర్యంలో మగ్గుతున్నారు. యునిసెఫ్ నివేదిక ప్రకారం 1993 సంవత్సరంలో ప్రతి 1000 జననాల్లో 122 మంది బాల్యదశ దాటకుండానే మృతి చెందుతున్నారు. ముఖ్యంగా కరోనా వైరస్ ప్రభావం బాలల భవిష్యత్తుపై పడింది. వీరు గృహ హింసకు, బాల్య వివాహాలకు, అవమానాలకు గురయ్యారు. కొన్ని కోట్ల మంది బాలలు చదువు కొనసాగించడం ప్రశ్నార్థకంగా మారింది. బాలలు శారీరక, మానసిక సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యం ఉంది. వలస కార్మికుల కుటుంబాలలో బాలల కష్టాలు వర్ణనాతీతం.

అలాగే ప్రపంచ ఆరోగ్య నివేదిక ప్రకారం రెండున్నర కోట్ల మంది బిడ్డలు పుడితే వారిలో సుమారు 13 లక్షల మంది 28 రోజుల్లోనే చనిపోతున్నారు. ఈ పరిణామాలు ఆందోళన కల్గించే విషయాలే. బాలల అభ్యున్నతి, దేశాభివృద్ధి చదువుతో ముడిపడి ఉంది. ఇది గమనించిన యుఎన్ఓ సభ్య దేశాలు బాలలకు చదువును ఉచితంగా అందిస్తామనే తీర్మానాలు చేశాయి. వాగ్దానంతో కూడిన భరోసా తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే...మన దేశంలో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం–2009 సాధ్యమయింది. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో త్రికరణశుద్ధిగా అమలు చేసినప్పుడే నిజమైన "అంతర్జాతీయ బాలల దినోత్సవం" ఫలితాలు అందినట్లవుతుంది. అప్పుడే యుఎన్ఓకి భారతదేశం చేసిన వాగ్దానం అమలు అయినట్టు. ఆ దిశగా భారతదేశం ప్రయత్నాలు కొనసాగిస్తుందని ఆశిద్దాం.

## అభ్యంతరకర ఫ్లెక్సీలను తొలగించాలి: మండల జనసేన నాయకులు



కారంపూడి.. జూన్02...ప్రజాపాలన.. ప్రతినిధి :పట్టణంలోని జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన పార్టీ ఆఫీస్ నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీతో జన సైనికులు వచ్చి అభ్యంతరకర ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ సెక్రెటరీ కి వినతి పత్రం అందజేశారు జన సైనికులు మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ సెంటర్లో పోలీస్ కాంప్లెక్స్ వద్ద జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉన్న ఫ్లెక్సీలు పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధం అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు ఆ ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని కోరారు ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు అన్నారు ఫ్లెక్సీలు వివాదం పునరుతం కాకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసానిపల్లి కృష్ణ బాబు, లాయర్ బోస రామాంజనేయులు ,షేక్ జానీ, ఎస్ఎంకె నాయుడు, కామేపల్లి ఏడుకొండలు, మామిడి ప్రభాకర్ ,శశి ,శ్రీకాంత్, చెన్నకేశవులు మండల జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "మనసున్న మారాజు.. చదలవాడ"



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేటలో టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త సిహెచ్ శ్రీనివాస్ జై బాలయ్య పేజీలో పెట్టిన పోస్టును నిమ్మగడ్డ శశికళ సోషల్ మీడియాలో షేర్ చేశారు.ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆపరేషన్ చేయించుకుని సిహెచ్ శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ సభ్యులు శ్రీనివాస్ వైద్య ఖర్చులు భరించలేక వదిలి వేశారని సోషల్ మీడియాలో వాపోతు పోస్ట్ పెట్టారు.ఆకలిగా ఉంది ఆకలి తీర్చాలని సోషల్ మీడియా వేదికగా కన్నీటి పర్యంతమైన పోస్టును శశికళ నిమ్మగడ్డ నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నుంచి ఆర్థిక సహాయం అందించాలన్న వెంటనే నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు స్పందించారు.శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని ఆరా తీయడానికి మానుకొండ జాహ్నవి,చెన్నయ్య,రంగమ్మ,బంగారం,మస్తాన్ వలి,ప్రభాకర్ లను పంపి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి గురించి ఫోన్లో మాట్లాడి తెలుసుకున్నారు.తక్షణమే ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేసి వైద్య ఖర్చులకు ప్రతి నెల అయ్యే డబ్బు పంపిస్తానని హామీ ఇచ్చారు.

## చందనను కలిసిన బేడ బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు వీర్లపల్లి యేసు

**జంగాల కాలనీ సమస్యల పరిష్కారానికి చందన హామీ**




రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొంతమూరు బేడ బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు వీర్లపల్లి యేసు ఆధ్వర్యంలో జంగాల కాలనీ వాసులు శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూరల్ కోఆర్డినేటర్,ఆంధ్రప్రదేశ్ పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ ను కలిశారు. జంగాల కాలనీ లో వున్న యేసు క్రీస్తు ప్రార్థనా మందిరం,ఇళ్ళ మీద నుండి వెళ్తున్న విద్యుత్ తీగలు వలన స్థానికులు భయపడుతున్నారని వీర్లపల్లి యేసు చందన నాగేశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు.దీనికి స్పందించిన చందన వెంటనే సంభందిత విద్యుత్ అధికారుల కు ఫోన్ చేసి తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే బేడ, బుడగ, జంగాలకు ఆ ప్రాంతంలో నూతన కమ్యూనిటీ హాలు నిర్మించాలని కోరగా,త్వరలో నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటానని చందన నాగేశ్వర్ హామీ ఇచ్చారు. చందనను కలిసిన వారిలో కార్యదర్శి సీమోను,చర్చ్ పాస్టర్ మహేష్, సంఘ అధ్యక్షులు జాను,శివరాత్రి సైమోన్, వీర్లపల్లి, మార్క్, వీర్లపల్లి,చిన్న,వెంన్న,శ్రీను, విర్లపల్లి పెద్ద వెంకన్న,శివరాత్రి,మోసే, కళ్యాణి, ఏసు,కర్రిజయరాజు,కప్పిరి శ్రీను,సాల్మాన్, చిన్న,ఉదలయ్య,ఎలీషా,ఆనంద్, రత్నాకర్,పోసియ్య,హేబెల్ తదితరుల పాల్గొన్నారు.

# రండి బాబు రండి ప్రభుత్వ వైన్ షాప్ ప్రక్కనే వాటర్ గ్లాసులు వాటర్ అమ్మబడును

### మధ్యంబాబులకు అందుబాటులో కావలసిన తినుబండారాలు... పట్టించుకోని అదికారులు




రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: అసలేం జరుగుతుంది రాజుపాలెం మండలంలోని ఆకుల గణపవరం గ్రామం నందుగల సినిమా హాల్ సెంటర్ నందు రండి బాబు రండి ప్రభుత్వ వైన్ షాపుకు ప్రక్కనే వాటర్ గ్లాసులు వాటర్ ఆమ్లెట్లు తదితర తినుబండారాలు అమ్ముతూ ఏకంగా బార్ అండ్ రెస్టారెంట్ ను తలపిస్తుంది. మండలంలోని గ్రామానికి చెందిన ఓ వైకాపా నాయకుడు కను సన్ననలో యదేచ్ఛగా ప్రభుత్వ వైన్ షాప్ పక్కనే ఓ షాపును తీసుకొని అక్కడే వాటర్ బాటిల్ వాటర్ గ్లాసులు తినుబండారాలను మద్యం బాబులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. పలుమార్లు ఆ సినిమా హాల్ సెంటర్ నందు మద్యం బాబులు మద్యం సేవించి పెద్ద పెద్ద శబ్ద ధ్వనులతో కేకలు వేస్తూ అసభ్యకర పదజాలంతో మాట్లాడుతూ ఉంటే చుట్టుపక్కల వెళ్లే ప్రయాణికులకు చుట్టూ ఉన్న పరిసరాల వారికి ఆటంకం కలుగుతున్న వారు ఎవరికి చెప్పాలో ఎవరికీ చెబితే ఎటువంటి గొడవలు వస్తాయో అని భయాందోళన చెందాల్సినపరిస్థితి నెలకొంటుందన్నారు ఎన్ఫోర్స్మెంటు శాఖ పోలీస్ శాఖ అటువైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదని స్థానికులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైన్ షాప్ కు చుట్టుపక్కల ఎటువంటి మద్యం సేవించడం కానీ చేయకూడదని నిబంధనలో ఉన్న వాటిని తుంగలో తొక్కి మా రూటే సపరేటు మాకు అడ్డు వచ్చే అధికారి లేదని బహిరంగంగానే చర్చ జరుగుతుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎక్సైజ్ శాఖ అధికారులను ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులుగా నియమించి గ్రామాలలో అనధికారిక చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలపై దృష్టి సారించాలని చెప్తుంటే అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నార నటానికి ఇదే నిదర్శనం ప్రతిరోజు మద్యం షాపు తెరచినప్పటి నుండి వాటర్ బాటిల్ కూల్ డ్రింక్స్ వాటర్ గ్లాసులు ఆమ్లెట్ లు స్టఫ్ వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కొవ్వూరు ప్రజలకు నీటి కష్టాలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు అఖండ గోదావరి తీరంలో ఉన్నా కుడా కొవ్వూరు పట్టణంలో సరిపడా త్రాగునీరు అందకపోవడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు.అని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఫిక్కీ నాగేంద్ర మాట్లాడుతూ ఎండాకాలం మొదలైందంటే కొవ్వూరు పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది. కొవ్వూరు పట్టణంలో రాజీవ్ కాలనీ, శ్రీరామ్ కాలనీ, బ్రిడ్జిపేట, వాంబే కాలనీ, శ్రీనివాసపురం, ఇందిరమ్మ కాలనీ మొదలైన ప్రాంతాలలో ఈ సమస్య దశాబ్దాలుగా పట్టి పీడుస్తున్నా ప్రజా ప్రతినిధులు అధికారులు మాత్రం చూస్తూ కాలం గడిపేశారు. మొన్నటికి మొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కొవ్వూరు వచ్చిన సందర్భంలో సీఎం గారిని కలిసి కొవ్వూరులో నీటి కష్టాలతోపాటు మరికొన్ని ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెలితే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో సీఎం గారిని కలవడానికి ముందస్తు అనుమతి అడిగినా అధికారులు పట్టించుకోలేదు. ఉదయం బ్రిడ్జిపేట ప్రాంత ప్రజలు నీటి సమస్య తీవ్రంగా ఉందని నాకు తెలియజేయడంతో ఆ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అక్కడ నుండే కొవ్వూరు మునిసిపల్ కమీషనర్ కి ఫోన్ చేసి అక్కడి నీటి ఎద్దడి సమస్యను వివరించడంతో వెంటనే తాత్కాలికంగా సమస్య పరిష్కారం కోసం వాటర్ ట్యాంక్ ట్రాలీను పంపించి ప్రజలకు నీటిని అందించారు. సమస్యను తెలిజేసిన వెంటనే స్పందించిన మునిసిపల్ కమీషనర్ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**ప్రజల తరుపున డిమాండ్**

వాటర్ ట్యాంక్ ట్రాలీ నుండి ప్రజలు ఒక్కొక్కరికి ఒకటో రెండో బిందుల నీరు మాత్రమే అందుతుంది. అవి కుడా చాలా దూరం మోసుకుని వెళ్లాల్సివస్తోంది.కొవ్వూరు ప్రజలు దశాబ్దాల కాలంపాటు అనుభవిస్తున్న ఈ త్రాగునీటి సమస్య కష్టాలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొవ్వూరు పట్టణ జనాభాకు తగ్గట్టుగా క్రొత్త త్రాగునీరు ఓవర్ హెడ్ లను బ్రిడ్జిపేట, రాజీవ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో నిర్మించాలని ప్రజల తరుపున ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరుతున్నాను. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా మునిసిపల్ కౌన్సిల్ పనితీరు మెరుగుపడాలని కోరుతున్నాను.ఈ త్రాగునీటి సమస్యకు అధికారులు ప్రజా ప్రతినిధులు శాశ్వత పరిష్కారం చూపకపోతే ప్రజలతో కలిసి నిరాహార దీక్షకు కూర్చుంటామని భారతీయ జనతా పార్టీ తరుపున తెలియజేస్తున్నాను.అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు రాణాప్రతాప్, ఇందిరమ్మ, మేరీ, బుజ్జి, తదితర మహిళలు పాల్గొన్నారు.

## నవరత్న పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) :చంద్రబాబు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,మరోసారి మోసపూరిత హామీలు ఇస్తున్న చంద్రబాబు గతంలో 600 హామీలను ఎందుకు అమలు చేయలేదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చంద్రబాబుపై మండిపడ్డారు. భీమవరం మండలం అనాకోడేరు గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు ప్రజలను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచించారు రాజకీయ నాయకులు అంటే అసహ్యం వచ్చే విధంగా చంద్రబాబు వ్యవహరించారని, 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలు ఇచ్చి ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, దీంతో ప్రజలు గత ఎన్నికల్లో 23 సీట్లకే పరిమితం చేశారని ఆయన గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ నాలుగేళ్ల కాలంలో 98 శాతానికి పైగా అమలు చేసి తిరిగి రాజకీయాల్లో విశ్వసనీయత ను తిరిగి నెలకొల్పారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటుగా, ఇవ్వని హామీలను కూడా ప్రజా సంక్షేమానికి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని నవరత్న పథకాలతో ప్రతి కుటుంబానికి లక్ష నుండి 5 లక్షల వరకు మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారు అని తెలిపారు ఇటీవల రాజమండ్రిలో జరిగిన మహానాడులో చంద్రబాబు మరోసారి ఎన్నికల మేనిఫెస్టో పేరుతో ఉచిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే విధంగా ప్రయత్నం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జడ్పీ టిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తాసిల్దార్ వై రవికుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో రామచంద్ర ప్రభు, పంచాయతీరాజ్ డిఈ స్వామినాయుడు, జెఈలు శ్రీనివాస్, కనకారావు, గ్రామ సర్పంచ్ జె దుర్గాప్రసాద్, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి రవికుమార్ రాజు, ఎంపీటీసీ ఎం వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి కృష్ణమూర్తి, పెచ్చేటి సత్యనారాయణ, బంగారి, మిల్టన్, పల్లయ్య, యేసురత్నం, కొమరాడ గ్రామ సర్పంచ్ రాట్నాల స్వామి, మండల జెసిఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, నామన మహేష్, తిరుమాని ధనుంజయ, గొట్టుముక్కల పద్మరాజు, మద్దాల రమణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన సత్తెనపల్లి విపక్ష నేతలు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి సూచనల మేరకు ఏర్పాటైన స్వచ్ఛభారత్ మిషన్ వారి ఆధ్వర్యంలో, కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన "స్వంచ్ఛంద-స్వచ్ఛభారత్" అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మున్సిపాలిటీలో చేపడుతున్న మురుగునీరు/వర్షపు నీటిని శుద్ధిచేసే కర్మాగారం కోసం సేకరిస్తున్న భూమికి సంబందించి జరిగిన భారీ అవకతవకలు గురించి సత్తెనపల్లి నియోజకవర్గ అఖిలపక్షం ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ గారికి పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకుల్లో జనసేనపార్టీ ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, జై భీం భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ , జనసేనపార్టీ రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ ఉన్నారు.

## పత్తికొండకు 100 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే శ్రీదేవి



పత్తికొండ ప్రజాపాలన ప్రతినిధి : పత్తికొండ నియోజకవర్గనికి 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో పత్రికా విలేకరుల సమావేశంలోఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ పత్తికొండ ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన టమోటా ప్రాసెసింగ్ ఏర్పాటుకు సత్వరమే చర్యలు తీసుకొని, ఫౌండేషన్ స్టోన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు సీఎం అప్పటికప్పుడే ఆదేశాలు ఇచ్చారని,10 కోట్ల రూపాయలు విడుదల చేశారనీ తెలిపారు. పత్తికొండ ప్రాంతంలో లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు కూడా ప్రతిపాదనలు సీఎం ముందు ఉంచామని తెలిపారు. క్రిష్ణగిరి మండలం గోకులపాడు వద్ద 7కోట్ల 50 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి సీఎం జగనన్న సుముఖత వ్యక్తం చేయడం క్రిష్ణగిరి మండల ప్రాంత రైతులు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని ఆనందంగా చెప్పారు. పత్తికొండ బాలికలకు అధునాతనమైన హాస్టల్ వసతి కల్పించేందుకు నిధులు విడుదల చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు మండల కన్వీనర్ కారం నాగరాజు మాజీ సర్పంచ్ సోమశేఖర్ కో ఆప్షన్ నెంబర్ నజీర్ ఎంపీటీసీ నీలకంఠ వైసిపి నాయకులు నాగరాజు గుండు జిలాన్ వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.పత్తికొండ పట్టణంలోని రైతు భరోసా కార్యక్రమానికి వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ జి సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో మోహన్ దాసు, తాసిల్దార్ విష్ణు ప్రసాద్, వ్యవసాయ అధికారులకు, ఆర్ అండ్ బి,రెవెన్యూ అధికారులకు,డ్వామా అధికారులుకు,పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు, పత్తికొండ నియోజకవర్గ ప్రజలందరికీ వైయస్సార్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే శ్రీదేవి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి .జూన్ 2 (ప్రజాపాలన ప్రతినిధి) బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు, పల్నాడు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. శుక్రవారం సత్తెనపల్లి మండలం గోరంట్ల గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్, ఐసిడిఎస్ మరియు సేవే ప్రాణం సేవే జీవితం సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి పిల్లలను జీరో నుండి ఐదు సంవత్సరాల లోపల పిల్లలను అంగన్వాడీ సెంటర్లో చేర్పించాలని, ఐదు సంవత్సరాల పైబడిన వారిని ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని, ఐదో తరగతి పూర్తి చేసి 6 వ తరగతిలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలు విద్య ద్వారా మాత్రమే అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విద్య కానుక ,అమ్మబడి, వసతి దీవెన, విదేశీ విద్యను పొందాలంటే ప్రధానంగా మన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ నందిగామ సుశీల, సేవే ప్రాణం సేవ జీవితం సర్వీస్ సొసైటీ అధ్యక్షులు నందిగామ నాగేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ ఎలమంద మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ఎలమంద, నాగేశ్వరరావు, సుశీల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్స్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

## అరుదైన శాస్త్ర చికిత్స చేసిన బాపట్ల వైద్యులు

## నలుగురు డాక్టర్లు మూడు గంటల వైద్యం

## ఆనందంలో తల్లిదండ్రులు



ప్రజా పాలన బాపట్ల రూరల్ జూన్ 2:గుంటూరు జిల్లా తెనాలి మండలం నందివెలుగు గ్రామానికి చెందిన సాంబశివరావు, దుర్గాదేవి దంపతుల కుమారుడు పవన్ కుమార్(16) పుట్టినప్పటి నుండి కంజనేటల్ పెరికాక్సిజియల్ ఎక్సోఫైటిక్ గ్రోత్ ఏర్పడి బాబు కు ఇబ్బంది ఉండటంతో తల్లిదండ్రులు పేదవారైనప్పటికీ అన్ని ప్రైవేటు, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందించినప్పటికీ బాబుకు ఏ మాత్రం తగ్గకపోవడంతో ఆశలు వదిలేసుకుని బాబుకు చదువును దూరం చేసి ఇంట్లోనే ఉంచారు. తెలిసిన వారి ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థను కలిసి బాబుకు ఉన్న పరిస్థితిని తెలపడంతో రెండు నెలలపాటు డా సిద్ధార్థ, డా.సుబ్బరాయన్ పరిశీలించి తల్లితండ్రుల అంగీకారంతో బాపట్ల ఏరియా వైద్యశాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా డాక్టర్ సిద్ధార్థ, డాక్టర్ సుబ్బారాయన్, డాక్టర్ ప్రవీణ్ ప్రకాష్, డాక్టర్ కృష్ణారావుతోపాటు వైద్య బృందం మూడు గంటల పాటు శ్రమించి శాస్త్ర చికిత్స చేసి బాబు పడుతున్న 16 సంవత్సరాల కష్టాన్ని మూడు గంటల ఆపరేషన్ చేసి తొలగించారు.

**ఆశ్చర్యం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**

తమ బిడ్డ విధిరాత అలాగే ఉందని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేసినప్పటికీ బాబుకు ఉన్న సమస్య తీరదని ఆశలు వదిలేసుకున్న నేపథ్యంలో బాపట్ల ఏరియా వైద్యశాల వైద్యులు దేవుళ్ళ రూపంలో తమ బాబుకు వచ్చిన కష్టాన్ని తొలగించి తమలో నూతన ఆశలను రేకెత్తించారని క్షతగాత్రుడి తల్లితండ్రులు సాంబశివరావు, దుర్గాదేవి అన్నారు. సాధారణ ప్రభుత్వ వైద్యశాలలో ఇటువంటి వైద్యం తమ కుమారుడికి దక్కడం తమను ఇంకా ఆశ్చర్యానికి గురిచేస్తుందని తల్లితండ్రులు చెబుతున్నారు. తమ కుమారుడికి శాస్త్ర చికిత్స చేసి సాధారణ మనిషిని చేసిన బాపట్ల ఏరియా వైద్యశాల వైద్యులకు తమ జీవితాంతం రుణపడి ఉంటామని తెలుపుతున్నారు.

**కష్టమైనా ..ఇష్టంగా వైద్యం అందించాం**

క్షతగాత్రుడి పరిస్థితి చూసి వైద్యం చేయడం కష్టమని భావించినప్పటికీ తాను, తన తోటి వైద్యుడు సుబ్బరాయన్ రెండు నెలలపాటు బాబుకు అనేక పరీక్షలు నిర్వహించి తల్లితండ్రుల పూర్తి అంగీకారంతో కష్టమైన వైద్యాన్ని ఎంతో ఇష్టంగా వైద్యం అందించి బాబు పడుతున్న ఇబ్బందిని పూర్తిగా తొలగించాము. క్షతగాత్రులని వైద్యశాలలోనే ఉంచి కావాల్సిన వైద్య సేవలు అన్ని అందించడంతోపాటు పూర్తిగా కోల్కున్న తర్వాత ఇంటికి పంపిస్తాము. తనతోపాటు తన వైద్య బృందం అందించిన ప్రోత్సాహంతో ఇటువంటి శాస్త్ర చికిత్స చేశాము. పేదలు ఎవరైనా బాపట్ల ఏరియా వైద్యశాలకు వస్తే నాణ్యమైన వైద్యం అందించి వారిని ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ తెలిపారు.

## బాలినేని శాంతించినట్టేనా..?

ఒంగోలు, జూన్ 2, :మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి .. వైఎస్ఆర్‌సీపీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డితో భేటీ అయ్యారు. తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో జరిగిన ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా పార్టీ వ్యవహారాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత బాలినేని శ్రీనివాసరెడ్డికి రీజనల్ కోఆర్డినేటర్ పదవి ఇచ్చారు. అయితే ఆ తర్వాత కనీసం ప్రోటోకాల్ కూడా ఇవ్వకపోతూండటంతో అసంతృప్తికి గుర్యయారు. తన పదవికి రాజీనామా చేశారు. గతంలో జగన్ పిలించి .. రీజినల్ కోఆర్డినేటర్ గా కొనసాగాలని కోరారు. కానీ బాలినేని మాత్రం అంగీకిరంచలేదు. తన నియోజకవర్గానికే పరిమితమవుతానని ప్రకటించారు. అనూహ్యంగా మరోసారి సీఎం జగన్మోహన్ రెడ్డి పిలవడంతో... జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని రీజినల్ కోఆర్డినేటర్ గా మళ్లీ పని చేయాలని సూచించేందుకన్న ప్రచారం జరిగింది. అయితే సమావేశం తర్వాత మీడియాతో మాట్లాడిన బాలినేని శ్రీనివాసరెడ్డి.. రీజినల్ కోఆర్డినేటర్ పదవులపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా రాజకీయాలపై అన్ని విషయాలను సీఎం జగన్‌తో చర్చించానన్నారు. జిల్లాలో ఇద్దరి విషయంలో మాత్రం ఇబ్బంది ఉందని.. ఆ ఇద్దరి గురించి జగన్ తో చర్చించాన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాని నియోజకవర్గంలో పని చేసుకోవాలని సూచించారన్నారు. జిల్లాలో తాను ఎదుర్కొంటున్నా ఇబ్బందుల పై కూడా సీఎం కి వివరించానని.. ప్రోటోకాల్ అనేది పెద్ద విషయం కాదన్నారు. ప్రోటోకాల్ పై ఫిర్యాదు చేయడానికి ఏముంటుందని వ్యాఖ్యానించారు. కొత్తగా రీజినల్ కోఆర్డినేటర్ పదవి కూడా చర్చ జరగలేదు. ..గతంలోనే ఆ పదవి వద్దని రాజీనామా చేశా.. నియోజకవర్గ మిద్ దృష్టి పెట్టమన్నారని తెలిపారు నియోజకవర్గ అభివృద్ధి పనులకు సీఎం సానుకూలంగా స్పందించారన్నారు పార్టీ మార్పు అనేది ప్రచారం మాత్రమేనని అందులో ఎలాంటి నిజం లేదని బాలినేని స్పష్టం చేశారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో వైసీపీకి ఇబ్బందికర పరిణామాలు ఎదురవుతున్నాయి. నెల్లూరులో ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు జంప్ అయ్యారు, చిత్తూరు, కడపలో కూడా పరిస్థితి పూర్తి స్థాయిలో సానుకూలంగా ఉందని చెప్పలేం. కుప్పంని కూడా టార్గెట్ చేసి చిత్తూరులో క్లీన్ స్వీప్ చేయాలనుకుంటున్న జగన్, అక్కడ ఇన్ చార్జ్ కాస్త గట్టిగా పని చేయాలనుకుంటున్నారు. ఇటీవల ఆ మూడు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలిచింది. దీంతో జగన్ మరింత కేర్ తీసుకోవాలనుకుంటున్నారు. విజయసాయికి ఆ బాధ్యతలు అప్పగించబోతున్నారు.

## వ్యాన్, బస్సు ఢీ..

## పలువురికి గాయాలు, ఆరు గొర్రెలు మృతి

నెల్లూరు :జాతీయ రహదారిపై వ్యాన్ , ట్రావెల్స్ బస్సు ఢీకొన్నఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. ఆరు గొర్రెలు మృతి చెందాయి. శుక్రవారం తెల్లవారుజామున 04:00 గంటల సమయంలో కొడవలూరు మండలము నాయుడుపాలెం సమీపంలో జాతీయ రహదారి పైన కావలి నుండి నెల్లూరు వైపు వెళుతున్న రొయ్యలు వ్యాన్ వెళుతూ ఉండగా కొన్ని గొర్రెలు రోడ్డుకు అడ్డం వచ్చాయి. వాటిని తప్పించే క్రమంలో వ్యాన్ డ్రైవర్ వాహనాన్ని స్లో చేసాడు. అదే సమయం లో వెనుక నుండి వేగంగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వ్యానును ఢీ కొట్టింది. ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న వారిలో సుమారు 15 మందికి గాయాలయ్యాయి. ఆరు గొర్రెలు కూడా చనిపోయినట్టు కొడవలూరు పోలీసులు వెల్లడించారు. క్షతగాత్రులను నెల్లూరు లోని ఆసుపత్రికి తరలించి ఈ ఘటన పై విచారణ చేపట్టారు

## మండలిలో జాతీయ జెండాను

## ఆవిష్కరించిన చైర్మన్ గుత్తా

హైదరాబాద్ :రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి ప్రాంగణంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బోగరపు దయనంద్ ,దండే విట్ఠల్ ,నవీన్ కుమార్ ,రఘోత్తము రెడ్డి, తెలంగాణ లెజిస్లేచర్ సెక్రెటరీ డా' నరసింహా చార్యులు, బి ఆర్ యస్ ఎల్పీ కార్యదర్శి రమేష్ రెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు....

## వైఎస్సార్ బీమా నమోదు ప్రారంభం

**ఈనెల 7లోగా నమోదు పూర్తి చేయాలని కలెక్టర్లకు సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశం**

**'కుటుంబ పెద్ద' సహజ మరణమైతే రూ.లక్ష పరిహారం**

**ప్రమాదవశాత్తు మరణించినా,హౌశాశ్వత వైకల్యం చెందినా రూ.5 లక్షలు**

**గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పథకం అమలు..**

**దారిద్ర్య రేఖకుదిగువున ఉన్న కుటుంబాలకు వర్తింపు**




అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: ఈ ఆర్థిక సంవత్సరానికి గాను వైఎస్సార్ బీమా పథకం నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. కుటుయిబాన్ని పోషించే వ్యక్తి సహజంగా లేదా ప్రమాదువశాత్తు మరణిస్తే.. ఆ కుటుయిబాలకు ప్రభుయిత్వం వైఎుస్సార్ బీమా అందజేస్తోంది. గత నెల 29న నమోదు ప్రక్రియ ప్రారంభమువ్వగా.. గ్రామ, వార్డు సచివాలయాల్లో వలంటీర్లు వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ నెల 7లోగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.ుజవహర్‌రెడ్డి ఆదేశించారు. వైఎస్సార్ బీమా పథకాన్ని 2021 జూలై 1న సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. కాగా, 2023–24కు సంబంధించి జూలై 1 నుంచి వైఎస్సార్ బీమా పథకం అమలుకు కార్మిక శాఖ ఉత్తర్వులిచ్చింది. 18–50 ఏళ్లలోపు వయసున్న కుటుంబ పెద్ద సహజంగా మరుణిస్తే వైఎస్సార్ బీమా కింద రూ.లక్ష పరిుహారంగా అందజేస్తారు. అలాగే 18–70 ఏళ్లులోపు వయసున్న కుటుంబ పెద్ద ప్రమాదువశాత్తూ మరణించినా లేదా శాశ్వత వైకల్యం కలిగినా ఆ కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం చెల్లిస్తారు.బీమా కంపెనీలు, బ్యాయికులతో సంబంధం లేకుండా నేరుగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారానే పరిుహారం చెల్లింపును ప్రభుత్వం చేపట్టింది. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.372 కోట్లను ప్రభుత్వం కేటాయించింది..

## గత రెండు రోజులుగా చిట్టినగర్ జంక్షన్లో ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న వాహనదారులు...పోలీసులకు తప్పని కష్టాలు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం గురువారం సాయంత్రం ఏడు గంటలకు తర్వాత చిట్టినగర్ జంక్షన్ వద్ద గంట 20 నిమిషాల పాటు ట్రాఫిక్ అంతరాయంతో అనేక ఇబ్బందులు పడిన వాహనదారులు ఆ సమయంలో చిటినే జంక్షన్ వద్ద డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అనేక అవస్థలు పడిన ఫలించని ట్రాఫిక్ సమస్య ఈ విషయంపై పత్రిక విలేఖరులు ట్రాఫిక్ సిఐ మరియు ల్యాండ్ సి దిష్టికి విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ సి రామచంద్రయ్య తన సిబ్బందితో వచ్చి వాహంతారులు అనేక ఇబ్బందిలతో పడుతున్న సమస్య క్లీన్ చేసి వాహనదారులను ఊపిరి పీచుకునేలా చేశారు.. ఈ సమస్య మరోసారి లేకుండా చూసుకునే విధంగా శుక్రవారం ఉదయం ట్రాఫిక్ సిఐ రామచంద్రయ్య ఎస్సై అర్జున్ రావు తన సిబ్బందితో చిట్టినగర్ జంక్షన్ వద్ద ప్రత్యేక శ్రద్ధతో ట్రాఫిక్ ని వాహందారులకు ఎటువంటి పని లేకుండా చూసుకోండి విధంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.. చిట్టినగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ట్రాఫిక్ అడ్డంగా రోడ్లమీద వ్యాపారాలు చేసుకునే వాళ్ళని పక్కకు జరిపి వ్యాపారాలు చేసుకునే విధంగా చూసి చేశారు...

## 40వడివిజన్ ప్రజానీకానికి అమరావతిలో సొంత ఇంటి పట్టాలు పంపిణీ చేసిన కార్పొరేటర్.. ఆంజనేయ రెడ్డి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. అమరావతిలో పేదలందరికీ జగనన్న ఇల్లు కేటాయించిన.సందర్భంగా.మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల.అమరావతి నిడమర్రు లేఔట్ నందు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానిపురం 40,వ డివిజన్ లో 121.122.123.124 సచివాలయాల పరిధిలో YSR పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా లబ్ధిపొందిన 1356 మందిలబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన 40వ డివిజన్ కార్పొరేటర్ VMC స్టాండింగ్ కమిటీ మెంబర్ వై.ఆంజనేయ రెడ్డి .ఈ కార్యక్రమంలో VROలు సచివాలయ సిబ్బంది పానకాల లక్ష్మీ నరసింహ స్వామి బోర్డు డైరెక్టర్ మల్లెల శ్రీనివాస్ రెడ్డి.నగర సేవాదళ్ కార్యదర్శి శివరామిరెడ్డి 40వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు రేగులగుంట రమణయ్య .తదితరులు పాల్గొన్నారు.

## మరో పక్కా ప్లాన్ తో వైసీపీ

**గెలుపే లక్ష్యంగా అడుగులు**

విజయవాడ, జూన్ 2, :ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐపాక్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్‌తో కొద్దిసేపు సమావేశమయ్యారు. నీతి ఆయోగ్ జనరల్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్న తర్వాత ఈ సమావేశం జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. 2019 ఎన్నికల తర్వాత కూడా ఏపీలో ఐపీఏసీ సీఎం జగన్‌తో కలిసి పనిచేస్తోంది. ఎఖంఅ నుంచి వైదొలిగినట్లు ప్రశాంత్ చెప్పినప్పటికీ.. అతను తన బృందాలకు మార్గనిర్దేశం చేస్తున్నారని సమాచారం. ఏపీలోని ఎఖంఅ బృందం మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంది. వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేను తప్పిస్తే ప్రతి ఎమ్మెల్యేపైనా సొంతంగా అంచనా వేసి ప్రత్యామ్నాయ పేర్లను సూచించినట్లుగా సమాచారం.ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో క్రమంగా పుంజుకుంటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దానికి సంబంధించిన నివేదికల నేపథ్యంలో పార్టీని పటిష్టం చేసేందుకు ఐ–ప్యాక్‌ని వరుసగా రెండోసారి నియమించుకోవాలని వైసీపీ నిర్ణయించింది. ప్రశాంత్‌తో జగన్ ఈ నివేదికలను పంచుకున్నారని, 2024 ఎన్నికలకు కొత్త వాగ్దానాలు చేయాల్సిన అవసరం లేదని, తన నవరత్నాలతో ప్రజల్లోకి వెళ్లాలని ఎన్నికల వ్యూహకర్త పీకే సీఎంకు సూచించారని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. జగన్ తన పని తీరును బేరీజు వేసుకుని వచ్చే ఎన్నికల్లో తమ ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని పీకే సూచించినట్లుగా సమాచారం. వచ్చే ఎన్నికల్లో కనీసం 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలోకి దించి కొత్త ముఖాలను తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు. 2024 ఎన్నికల్లో పోటీ చేసే 175 మంది అభ్యర్థులపై సీఎం ప్రశాంత్ కిషోర్ సమీక్ష జరిపినట్లు సమాచారం.కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను భర్తీ చేయాలని నెల రోజుల క్రితం నిర్ణయం తీసుకోగా.. టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిని కిషోర్, అతని ఐపాక్ బృందం కోరిక మేరకు మార్చారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో టెక్కలి అభ్యర్థిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను జగన్ ప్రకటించినప్పటికీ.. గత వారం ఆయనను తప్పించి, టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు అయిన ఆయన భార్య వాణిని అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా నిలబెట్టారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయాక.. మె?దటి ఎన్నికల్లో విజయం సాధించి 2014 లో చంద్రబాబు నాయుడు పీఠమెక్కారు. రెండోసారి 2019 ఎన్నికల్లోనూ చంద్రబాబుకే పట్టం కడుతారని చాలామంది అభిప్రాయపడ్డారు. కానీ అంతా రివర్స్ అయ్యింది. అనూహ్యంగా ఎవరూ ఊహించని రీతిలో.. భారీ మెజారిటీతో జగన్.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. జగన్ చరిష్మాతోపాటు.. ఆయన కోసం పని చేసిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ దీని వెనుక ఉన్న సంగతి తెలిసిందే. వెనకాలే ఉంటూ.. ఎన్నికలకు ముందు నుంచే.. ఎలా ప్రణాళికతో వెళ్లాలనే అంశాలపై జగన్ ను గైడ్ చేశారు పీకే. మళ్లీ ఇప్పుడు ఆ సీన్ రిపిట్ చేయాలని సీఎం జగన్ అనుకుంటున్నారు.అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐ–ప్యాక్) సేవలను వరుసగా రెండోసారి ఉపయోగించుకునేందుకు నియమించుకున్నట్టుగా సమాచారం. మళ్లీ పీకే బృందంతో ఒప్పందం కుదిరినట్టుగా తెలుస్తోంది.2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఐ ప్యాక్ పక్కా ప్లాన్ తో వర్క్ చేసింది. 175 స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీలో 151 సీట్లు, 25 లోక్‌సభ స్థానాలకు గానూ 22 సీట్లు గెలుచుకునేలా చేయడంలో పీకే మైండ్ గేమ్ కూడా ఉంది. మళ్లీ ఐ–ప్యాక్ పార్టీ కోసం పని చేయనుంది. 2024 ఎన్నికల్లో జగన్ ను గెలిపించేందుకు ప్రణాళికలు వేస్తోందిగతంలో జరిగినట్టు ప్రశాంత్ కిషోర్ ఈసారి ఏపీలో వైఎస్సార్‌సీపీతో నేరుగా రంగంలోకి దిగడు. కిషోర్ సహోద్యోగి, ఐ–ప్యాక్ డైరెక్టర్, సహ వ్యవస్థాపకుడు రిషి రాజ్ సింగ్ నేతృత్వంలోని బృందం వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కోసం పని చేస్తుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న రెండు పార్టీలూ ఐ–ప్యాక్‌ని నియమించుకున్నాయి. 2023లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి పని చేసేందుకు తెలంగాణ సీఎం కేసీఆర్.. ఇప్పటికే ఐ ప్యాక్ తో డీల్ కుదుర్చుకున్నారు. టీఆర్ఎస్‌తో ఇప్పటికే దీనికి సంబంధించిన చర్చలు కూడా పూర్తయినట్టుగా తెలుస్తోంది. ఈ ఏడాది మార్చిలో పీకే, కేసీఆర్ వరుస సమావేశాలు నిర్వహించారు. తరువాత టీఆర్ఎస్ కోసం, కేసీఆర్ జాతీయ రాజకీయాలకు సంబంధించి పీకే ఐ ప్యాక్ పని చేస్తోందని తెలుస్తోంది. మంత్రి కేటీఆర్ కూడా ఐ–ప్యాక్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ధృవీకరించిన సంగతి తెలిసిందే.

## నాని ప్లాన్ ఏంటీ..?

విజయవాడ, జూన్ 2, :టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని నాని చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొన్న వైసీపీ నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఇప్పుడు మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఆయన. ఆయన చర్యలను టీడీపీ హైకమాండ్ తీవ్రంగా పరిగణిస్తోంది. వైసీపీ ఎంపీ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ కేశినేని నాని మంచి వ్యక్తి అని, ఆయన వైసీపీలోకి వస్తానంటే ఆహ్వానిస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కూడా విజయవాడ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. విజయవాడ పార్లమెంట్ నుంచి టీడీపీ తరపున 2014, 2019 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు గెలుపొందిన ఎంపీ కేశినేని నాని ఎంపీగా టీడీపీ ఏ పిట్టల దొరకు టిక్కెట్ ఇచ్చినా తనకు అభ్యంతరం లేదని, తాను ఇండిపెండెంట్ గా పోటీ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ప్రజలు తనను మరోసారి కోరుకుంటే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలను పార్టీ ఎలా తీసుకున్నా తనకు అభ్యంతరం లేదన్నారు. అభివృద్ధి విషయంలో తనకు పార్టీలతో సంబంధం లేదని, ఎవరితోనైనా కలిసి పని చేస్తానన్నారు. తన మనస్తత్వానికి సరిపోతుందనుకుంటే ఏ పార్టీ అయినా ఇబ్బంది లేదన్నారు. ఇటీవల నందిగామ నియోజకవర్గంలో ఎంపీ నిధులతో చేపట్టిన పనులు ప్రారంభోత్సవానికి వెళ్లిన కేశినేని నాని. వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావును ప్రశంసలతో ముంచెత్తారు. మొండితోక బ్రదర్స్ మంచి వ్యక్తులని చెప్పుకొచ్చారు. బుదవారం మైలవరంలో వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆహ్వానం మేరకు ఓ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి, రాజకీయాలు వేర్వేరని చెప్పుకొచ్చారు. ప్రజలు కోరుకుంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమేనన్నారు.

## 28వ డివిజన్లో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లాది విష్ణు . 28 వ డివిజన్ శుక్రవారం వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి కనపర్తి కొండలరావుతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాజా వీధి, సాయిరామ్ వీధి, నర్రా వారి వీధి, జనార్ధన్ రావు వీధులలో విస్తృతంగా పర్యటించారు. ప్రతిఒక్కరినీ పేరుపేరున పలకరిస్తూ అన్ని శాఖల అధికారులతో కలిసి వినతులు స్వీకరించారు. జగనన్న ప్రభుత్వం తమ సొంతింటి కల సాకారం చేసిందని ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ప్రజాప్రతినిధులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. సొంత ఇల్లు లేని పేదవాడు ఉండకూడదన్న లక్ష్యంతో ఈ ప్రభుత్వం నగరంలో లక్ష మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేసిందని మల్లాది విష్ణు చెప్పారు. చంద్రబాబు అధికారంలో ఉన్న 14 ఏళ్లలో ఏ ఒక్క పేదవాడికి గజం భూమి ఇవ్వలేకపోయారని విమర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అగ్రవర్ణ పేదలకు ఆర్థిక చేయూత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా, ఇవ్వని పథకాలనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరుస్తున్నారని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. మేనిఫెస్టోలో చెప్పకపోయినా రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర అగ్రవర్ణ సామాజికవర్గాల్లోని పేద మహిళలకు కూడా మేలుచేయాలన్న సత్సంకల్పంతో ఈబీసీ నేస్తం పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. రెండో విడత ద్వారా సెంట్రల్లో 2,439 మందికి రూ. 3.65 కోట్ల లబ్ధి చేకూర్చగా.. వీరిలో 299 మంది కమ్మ, 325 మంది రెడ్డి, 704 మంది ఆర్యవైశ్య, 831 మంది బ్రాహ్మణ, 198 మంది క్షత్రియ, 15 మంది వెలమలు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తొలి విడతలో 1,947 మంది ఖాతాలలో రూ. 2 కోట్ల 92 లక్షల 5 వేలు జమ చేయగా.. మొత్తంగా రూ. 6.57 కోట్ల మేర లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. అటువంటి ప్రభుత్వానికి అండగా నిలవాలని అక్కచెల్లెమ్మలను కోరారు . కార్యక్రమంలో , నాయకులు బెజ్జం రవి, భోగాది మురళి, కమ్మిలి రత్న, శ్రీనివాస్, రామకృష్ణ, దుర్గాప్రసాద్, కొండా, కగ్గా పాండు, రాజశేఖర్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన సురభి ఘంటసాల నాటకం

**జి.యస్. ప్రసాదరెడ్డికి రంగసాయి జీవన సాఫల్య పురస్కార ప్రదానం**



విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి: గాన గాంధర్వుడు ఘంటసాల జీవిత చరిత్ర నాటకం అహుతులను అలరించింది. స్టేషన్ ఘనపూర్ కు చెందిన శ్రీ సాయి సంతోషి నాట్య మండలి సురభి వారి తొలి సాంఘిక నాటకం ఘంటసాల నాటక ప్రియులను కట్టిపడేసింది. ఇటీవల రంగసాయి నాటక గ్రంథాలయం శాశ్వత నిధి కోసం రంగసాయి నాటక సంఘం ఏర్పాటు చేసిన ఈ నాటకం ఆద్యంతం రక్త కట్టింది. రచయిత, గుణ నిర్ణేత, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకులు వివి రమణమూర్తి, ఏయు పూర్వ రిజిస్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి గుంట సూర్య ప్రకాశరావు, వీటీవీ చైర్మన్ వి. వామనరావు, ప్రసారభారతి పూర్వ ఏ.డి.జి. డాక్టర్ సుధాకర్ రావు, కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ రమణమూర్తి, సీనియర్ జర్నలిస్టులు ఎల్.జి నాయుడు, సుంకర సూర్యం అతిథులుగా హాజరయ్యారు. రంగసాయి నాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటులు, దర్శకులు, శిక్షకులు ఉస్మానియా యూనివర్సిటీ రంగస్థల విభాగం పూర్వ విభాగాధిపతి జిఎస్ ప్రసాద్ రెడ్డిని రంగస్థల జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు. ఘంటసాల నాటక రచయిత, దర్శకులు భాస్కరుని సత్య జగదీష్, సురభి సీనియర్ నటి రామలక్ష్మి, నటులు నాంచారయ్య, సంఘసేవిక లక్ష్మి ని బాదంగీర్ సాయి దంపతులు సత్కరించారు. సీనియర్ జర్నలిస్ట్ ఎన్.ఎన్.అర్.వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రంగ సాయి నాటక సంఘం ప్రతినిధులు జమ్మా చిన్నబాబు, హీరో ఎం. కుమార్ రాజా, రవి బ్రహ్మ మ, ఏ. జోగారావు, సోడిశెట్టి శ్రీనివాసరావు, పిల్లి ఆదినారాయణ,వియ్యపు రామకృష్ణ, అన్నదాత బంగార్రాజు, కెమెరామెన్ శ్రీనివాస్, శివ జ్యోతి, అనూష తదితరులు సహాయ సహకారాలు అందించారు. నాటకానికి ముందు సురభి చిన్నారులు హేమాంసి సంతోషి, జాహ్నవి లవకుశ పాటలతో అలరించారు . ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత విద్య కోసం విజయనగరం వెళ్ళడం, అక్కడ అనుభవించిన కష్టాలు, గురువు దగ్గర శిక్షణ, సంగీత కళాశాలలో చేరిక, అటు నుండి సినీ రంగ ప్రవేశం ఇలా వివిధ అంశాలతో నాటకం సాగింది. సామాజిక బాధ్యతగా ఆయన ప్రజల నుండి విరాళాల సేకరణ, విదేశాలలో సంగీత కచేరీలు, తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకునుగా నియామకం, భగవద్గీత పఠనం, చివరిగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిక, తుది శ్వాస విడవడం ఇలా విభిన్న అంశాలు ప్రదర్శించారు.

## ఉపాధి హామీ పనులు భేషుగ్గా సాగుతున్నాయి



ఎచ్చెర్ల మండలం ప్రజాపాలన ప్రతినిధి: చిన్నరావుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు భేషుగ్గా సాగుతున్నాయని ఎపీవో శోభాదేవి శుక్రవారం అన్నారు. ఇప్పటి వరకు మూడు చెరువుల్లో పనులు చేశారని, మండలంలో ఆ గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. పనులు చేయడంలో, సమయపాలన పాటించడంలో కచ్చితంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త రమణను ఏపీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఏ రమణమూర్తి ఉన్నారు.

## పెద్దకాకాని మహా పుణ్యక్షేత్రానికి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీని కలిసిన వెలంపల్లి



గుంటూరు జిల్లా. ప్రజాపాలన ప్రతినిధి: పెద్దకాకాని, శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరగబోయే మహా కుంభాభిషేకానికి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ వారిని మరియు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామిజి వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందిన దేవాదాయ శాఖ మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు.


దక్షిణ మధ్య రైల్వే
@SCRailwayIndia ను అనుసరించండి
ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండరు నం. Dy.CEE-GS-BZA-09, 10 & 11-2023-24, తేది: 31.05.2023 (ireps.gov.in ద్వారా)** PUB/0579

భారత రాష్ట్రపతి తరపున, **డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ** వారు దిగువ పనుల కొరకు బహిరంగ టెండరు/సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1 **టెండరు నం.**BZA-GSU-Elec-09-2023-24, తేది: 31.05.2023, **పని వివరణ: విజయవాడ డివిజన్- 1.** నరసింగపల్లి- డివిన్ వైపున ప్రతిపాదిత నూతన అదనపు లూప్ లైన్‌కు సంబంధించి ఓహెచ్ఇ పనులు. **2.** నరసింగపల్లి- 720.00 మీ. పొడవుకు లూప్ లైన్లు మరియు మెయిన్ లైన్ల ప్రతిపాదిత విస్తరణకు సంబంధించి ఓహెచ్ఇ పనులు. **3.** సామర్లకోట జంక్షన్ వద్ద అదనపు క్రాస్‌ఓవర్ ఏర్పాటుకు సంబంధించి ఓహెచ్ఇ పనులు.
**టెండరు విలువ (రూ):** 2,34,64,987.08, **బయానా (రూ):** 2,67,300/-, **పూర్తి చేయాల్సిన కాలం:** 270 రోజులు, **టెండరు ఫారం ధర:** రూ.లేదు. **ముగింపు తేది మరియు సమయం:** 23.06.2023న 15.00 గం.కు.

క్ర.సం.2 **టెండరు నం.** BZA-GSU-Elec-10-2023-24, తేది: 31.05.2023, **పని వివరణ: విజయవాడ డివిజన్:** గతి శక్తి యూనిట్: విజయవాడ (3) మరియు గూడూరు (2) రైల్వే స్టేషన్ల వద్ద ఎస్కలేటర్ల కొరకు విద్యుత్ సరఫరా సదుపాయాల ఏర్పాట్లు. **టెండరు విలువ:** రూ.31,16,906.11. **బయానా:** రూ.62,300/-, **పూర్తి చేయాల్సిన కాలం:** 270 రోజులు, **టెండరు ఫారం ధర:** లేదు. **ముగింపు తేది మరియు సమయం:** 23.06.2023న 15.00 గం.లకు

క్ర.సం.3 **టెండరు నం.:** BZA-GSU-Elec-11-2023-24, తేది: 31.05.2023, **పని వివరణ:** విజయవాడ డివిజన్- విజయవాడ డివిజన్‌లో అమృత్ భారత్ స్టేషన్ల (తెనాలి-3, గుడివాడ-3, తాడేపల్లి గూడెం-2) వద్ద ఎస్కలేటర్ల డిజైన్, తయారీ, సరఫరా, స్థాపన మరియు పని చేయించుట. **టెండరు విలువ:** రూ.6,61,26,776/-, **బయానా:** రూ.4,80,600/-. **పూర్తి చేయాల్సిన కాలం:** 270 రోజులు, **టెండరు ఫారం ధర:** రూ.లేదు. **ముగింపు తేది మరియు సమయం:** 26.06.2023న 15.00 గం.కు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **https://www.ireps.gov.in** కు లాగిన్ కాగలరు.
**2. బయానా మరియు టెండరు డాక్యుమెంట్ ధరను ఐఆర్ఇపిఎస్‌లో ఆన్‌లైన్‌లో అందుబాటులోని నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే సౌకర్యాల ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.**
3. టెండరుదారు వారి ఆఫర్లను టెండరు ముగింపునకు ముందు సదరు పదిహేను రోజుల టెండరు దాఖలు/బిడ్డింగ్ సమయం లోనూ వారి ఆఫర్లను దాఖలు చేయవలెను.
4. టెండరుదారు ఏదేని సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండరు దాఖలు/బిడ్డింగ్ కాలం ప్రారంభ తేది వరకు గమనించాల్సి ఉంటుంది.

**డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గతి శక్తి, విజయవాడ.**

**బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. B/E.29-TRD-TNDR-06-23-24, తేది: 31.05.2023** PUB/0580

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారు ఐఆర్ఇపిఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1 **టెండరు నం.:** B/E.29-TRD-TNDR-06-23-24, **పని వివరణ: విజయవాడ డివిజన్:** యాంటీ ఫాల్ అరేంజ్‌మెంట్ ఏర్పాటు ద్వారా ఎటిడి అభివృద్ధిపరుచుట. **పూర్తి చేయాల్సిన కాలం:** 12 నెలలు. **సుమారు విలువ: రూ.** 48,89,835/-, **బిడ్ సెక్యూరిటీ (ఇఎండి) :** రూ.93,800/-

క్ర.సం-1-టెండరు ఫారం ధర రూ.: లేదు.
**ముగింపు తేది:** 23.06.2023న 15.00 గం.కు.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, TrD, విజయవాడ**
**A0820**

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించగలరు.


## స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో రెండు చోట్ల అన్నదాన కార్యక్రమాలు

డోన్/నంద్యాల :ప్రజాపాలన ప్రతినిధి: డోన్ పట్టణానికి చెందిన స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో శుక్రవారం నాడు రెండు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆళ్లగడ్డ ప్రాంతానికి చెందిన స్వర్గీయ ధరణి కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లితండ్రులు రమాదేవి, శేషయ్య దంపతుల సహకారంతో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించి గర్భిణీలకు, బాలింతలకు, రోగులకు, వైద్యం కోసం వచ్చిన వారికి ఆహారాన్ని అందించి వారి ఆకలి తీర్చడం జరిగింది. అనంతరం డోన్ కి చెందిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విశ్రాంత ఉద్యోగి స్వర్గీయ జాలపాటి పాపయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు జాలపాటి రఘు సహకారంతో సంస్థ సభ్యులు డోన్ పక్కన గల శ్రీ అవధూత కాశిరెడ్డి నాయన సేవాశ్రమం నందు గల వృద్ధులకు భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో, వృద్ధాశ్రమాల్లో అన్నదానం జరిపించిన దాతలకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ శేషయ్య, డోన్ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, రాము స్వామి, శేఖర్ గౌడ్, స్ఫూర్తి సభ్యులు మధు, రాము, బ్రహ్మానందరెడ్డి, వాల్మీకి సురేష్, జగదీష్, వసంత్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటన

నందిగామ ప్రజాపాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో 16వ వార్డు నందు ది.02-06-2023 వ తేదీన శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ జయరాం పర్యటించారు. ప్రతి ఒక్కరు తడి -పొడి చెత్తను వేరు చేసి ఇంటి వద్ద కు వచ్చే పారిశుద్ధ్య సిబ్బంది అందజేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఇళ్ళ వద్ద జగుగుచున్న హోంకంపోస్టింగ్ విధానాన్ని పరిశీలించారు. ప్రతిఒక్కరు చెత్తను వేరు చేసి సేంద్రియా ఎరువును తయారుచేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది సేకరిస్తున్నా తడి చెత్త సేకరించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

## మహానాడులో తెలుగుదేశం పార్టీ మళ్లీ పూర్వ వైభవం సునామిని చూసి ఓర్వలేక.. నారా లోకేష్ పై చిల్లర రాజకీయాలు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు. తెలుగు యువత.అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ నారా లోకేష్. చేపట్టిన కడప జిల్లా పాదయాత్రలో ప్రజల మద్దతు చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు చిల్లర రాజకీయాలు చేయడం తగదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు..నారా చంద్రబాబునాయుడు రాజమహేంద్రవరంలో చేపట్టిన మహానాడు కార్యక్రమంలో ఐదు సంవత్సరములలో 20 లక్షల మందికి యువకులకు ఉద్యోగాలు కలిపిస్తామని ప్రకటించినందుకు చాలా ఆనందకరంగా ఉన్నది అన్నారు.తెలుగు యువత అధికార ప్రతినిధి పూజల శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరుద్యోగులకు గత తెలుగుదేశం గవర్నమెంట్ లో నిరుద్యోగ భృతి కింద 2000 ఇవ్వటం జరిగినదని దాన్ని మళ్లీ 3000 గా ప్రకటించడం చాలా ఆనందకరంగా ఉన్నదని, అదేవిధంగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానని ప్రకటించడం చాలా ఆనందకరంగా ఉన్నది అన్నారు.. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు కోసూరు నూకరాజు, మల్లేపల్లి అప్పన్న,బండారి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## 600 మంది పారిశుధ్య కార్మికులు

**కాలువల శుభ్రతకు చర్యలు..: కమీషనర్ స్వప్నిల్ దినకర్**



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ కార్పొరేషన్ మిషన్ క్లీన్ కృష్ణ గోదావరి కాలువులలో భాగంగా నగరంలోని మూడు కాలువల ప్రక్షాళన కొరకు శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో బందరు కాలువ, ఏలూరు కాలువ, రైవస్ కాలువలను కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐ.ఏ.ఎస్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏలూరు లాకుల దగ్గర పేరుకుపోయిన చెత్త చెదారం ఉండటం, మురికినీరు లాగాకపోవడం గమనించి వెంటనే దానిని శుభ్రం చేయాలనీ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశించారు. నగరంలోని కాలువల ప్రక్షాళన కొరకు మూడు కాలవలను శుభ్రపరిచేందుకు 600 మంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్న వారి యొక్క పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. కెనాల్ బండ్స్ సుందరీకరణ కాలువల ప్రక్కన చెత్త వ్యర్థాలను వేయకుండా జల కాలుష్యాన్ని తగ్గించి ప్రజల యొక్క జీవితాలకు హాని తగ్గించే విధంగా చెయ్యాలని అన్నారు. కాలువలలో చెత్త, బిల్డింగ్ వ్యర్థాలను వేయరాదని అలాగే విజయవాడ నగరము నందు ఉన్న మూడు కాలువలను ఎల్లపుడు పరిశుభ్రముగా ఉంచాలని విజయవాడ ప్రజలను కమిషనర్ కోరారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నారాయణ మూర్తి, శ్రీనివాసు, హెల్త్ ఆఫీసర్లు డా.సురేష్ బాబు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## జననాయకుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యల తెలుసుకునేందుకే..వారాహి యాత్ర




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ మంగళగిరి జనసేన పార్టీ ఆఫీసులో వారాహి యాత్ర కి సంబంధించిన రూట్ షెడ్యూల్ విడుదల చేస్తున్న . జనసేన పార్టీ ముఖ్య నేత మనోహర్.అన్నవరం సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులతో అన్నవరం నుండి జూన్ 14న వారాహి యాత్ర ప్రారంభించనున్న జనసేన పార్టీ అధ్యక్షులు. పవన్ కళ్యాణ్..ఉభయ గోదావరి జిల్లాల్లో షెడ్యూల్ ఖరారు క్షేత్ర స్థాయిలో సమస్యలను ప్రస్తావించేలా కార్యక్రమం రూపకల్పన్న యాత్రలో భాగంగా వివిధ వర్గాలను కలుస్తార్ను పర్యటనలో భాగంగా ప్రతి రోజూ ఓ ఫీల్డ్ విజిట్. తెలిపిన మనోహర్ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జీలు. ఈ సందర్భంగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు నూతన వెంకట మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బ్రదర్ చెప్పిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా వారాహి యాత్రలో చెప్పిన ప్రతి మాటను పరిష్కరించే విధంగా పని చేస్తాడని అనునిత్యం సేవకుడుగా మన ముందుంటాడని జనసేత జనసేన నాయకుడు రాష్ట్ర ప్రజలందరూ మంచి అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రజానీకానికి ఈ సందర్భంగా పోతిన మహేష్ తెలిపారు

## ప్యాచ్ వర్కులకు, అనాధ శవాలకు వాహనాలు ఏర్పాటు చేయండి



కమిషనర్ హరిత ఐఏఎస్ ను కోరిన డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి: :తిరుపతి నగరంలోని గుంతలు పడిన తారు రోడ్లకు ప్యాచ్ లు వేసేందుకు ఒక వాహనాన్ని, అదేవిధంగా నగరంలో మృతి చెందిన అనాధ శవాలను తరలించేందుకు ఒక వాహనాన్ని ఏర్పాటు చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ కు వినతిపత్రం సమర్పించిన నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో తారు రోడ్ల నందు ప్యాచ్లు వేయు మునిసిపల్ సిబ్బంది తారు రోడ్ల ప్యాచ్ లకు సంభందించి ఇప్పటి వరకు తోపుడు బండ్లు ఉపయోగిస్తున్నారని, పనులు తొందరగా జరిగేందుకు, తారు, ఇసుక, గుల్ల సామాగ్రి తీసుకొని వెళ్ళుటకు ఒక కొత్త వాహనమును ఏర్పాటు చేయాలని, అదేవిధంగా తిరుపతి నగరం నందు చనిపోతున్న ఆనాధ శవాలను తీసుకొని వెళ్ళుటకు కుడా నగరపాలక సంస్థ తరపున ఒక వాహనమును ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ కోరడమైనది. కమిషనర్ హరిత ఐఏఎస్ స్పందిస్తూ వాహనాలు ఏర్పాటుకు పరిశీలించి తగు చర్యలు చేపడుతామన్నారు.

## లింగమనేని రమేశ్ నివాసం జప్తు పిటిషన్‌పై ఈనెల 6న తీర్పు..



విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి: తెదేపా అధినేత చంద్రబాబు అద్దెకు ఉంటున్న లింగమనేని రమేశ్ గెస్ట్ హౌస్ జప్తుపై ఏసీబీ కోర్టు మంగళవారం ఉత్తర్వులు ఇవ్వనుంది. లింగమనేని గెస్ట్‌హౌస్ జప్తుపై సీఐడీ వేసిన పిటిషన్‌పై విజయవాడలోని ఏసీబీ న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి.. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు.. ఈనెల 6న నిర్ణయం వెల్లడిస్తామని తెలిపింది. ఉండవల్లి కరకట్ట వద్ద ఉన్న లింగమనేని రమేశ్ నివాసాన్ని అటాచ్ చేయాలంటూ ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసింది. ఇంటిని జప్తు చేసేందుకు అనుమతి కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఇరుపక్షాల వాదనలు విని తీర్పును ఈనెల 6కి వాయిదా వేసింది..

# హీరో చెల్లిని పెళ్లి చేసుకుంది డబ్బు కోసం కాదు!

సల్మాన్ ఖాన్ సోదరి అర్పితఖాన్-ఆయుశ్ శర్మ ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. తొమ్మిదేళ్ల క్రితం ఇద్దరు వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు కుమారుడు..కుమార్తె కలరు. పిల్లపాపలతో వాళ్ల జీవితం సంతోషంగా సాగిపోతుంది. అయితే ఆయుశ్ శర్మని మాత్రం నాటి నుంచి డబ్బు కోసమే పెళ్లి చేసుకున్నాడంటూ సూటిపోటి విమర్శలు ఎదుర్కొంటూనే ఉన్నాడు. ఇప్పటికీ ఈ రకమైన కథనాల్లో ఆయుశ్ పేరు వినిపిస్తుంది.అర్పితఖాన్ సల్మాన్ సొంత సోదరి కాకపోవడంతోనే ఈ రకమైన విమర్శలు ఎదుర్కొంటున్నాడు. తాజాగా ఈ విమర్శలపై ఆయుశ్ శర్మ ధీటుగా స్పందించారు. 'అర్పిత చాలా శక్తివంతమైన అమ్మాయి. తనలాంటి మహిళ భార్యగా రావడం నా అదృష్టం. మా మీద జరిగే ట్రోలింగ్ మమ్మల్ని పెద్దగా బాధించదు. ఎందుకంటే అవన్నీ అవాస్తవాలే కాబట్టి.పై గా సినీ రంగంలో ఉన్నవారి విషయంలో ఇలాంటివన్నీ సహజంగా వస్తూనే ఉంటాయి. కానీ అర్పితని కేవలం డబ్బు కోసమే పెళ్లి చేసుకున్నాను అనే ప్రచారం నన్నెంతగానే బాధపెడుతుంది.నటుడిగా ఎదగడం కోసం ఇలా చేసానంటున్నారు. నేను డబ్బుని కాదు. అర్పితని ప్రేమించాను. అందుకు తనని పెళ్లి చేసుకున్నాను. ఆ విషయం తనకు...మా కుటుంబాలకు బాగా తెలుసు. వెకేషన్ కి వెళ్లినప్పుడు సల్మాన్ ఖాన్ డబ్బు వాడుకుంటానని అంటున్నారు.పెళ్లి కి భాయ్ రోల్స్ రాయిస్ కారు గిఫ్ట్ గా ఇచ్చాడని అంటున్నారు. మరి ఆ రోల్స్ రాయిస్ కారు నా దగ్గర ఎక్కడుందో మీరే చెప్పాలి' అని అన్నారు.అర్పిత అనాధ బాలిక. ఆమెని చిన్నప్పుడే సల్మాన్ ఖాన్ కుటుంబం దత్తత తీసుకుంది. ఆమెని పెంచి ప్రయోజకురాల్ని చేసి పెళ్లి చేసుకుంది కూడా సల్మాన్ ఖాన్. ఇక ఆయుశ్ శర్మ మాజీ కేబినెట్ మంత్రి సుఖ్ రామ్ మనవడు. 'లవ్



యాత్రి'..'అంతిమ్' చిత్రాల్లో నటించాడు. ప్రస్తుతం కొన్ని సినిమాలు చేస్తున్నాడు. అర్పితని వివాహం చేసుకున్నా! ఇంకా అతడేమి పెద్ద స్టార్ కాలేదు. ఇంకా ప్రయత్నాల్లోనే ఉన్నాడు.

## "పుష్ప 2" కి అక్కడ భారీ డిమాండ్.?




పాన్ ఇండియా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ అయితే తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ చిత్రం "పుష్ప 2 ది రూల్". మరి బాహుబలి 2, కేజీయఫ్ 2 ల తర్వాత అంతకు మించి సెన్సేషనల్ హైప్ ని రేపిన ఈ భారీ చిత్రం కోసం ఆడియెన్స్ నెక్స్ట్ లెవెల్లో ఎదురు చూస్తున్నారు.మరి మొదటి పార్ట్ తో 350 కోట్లకి పైగా వసూళ్లు అందుకున్న ఈ సినిమా నెక్స్ట్ 1000 కోట్లు అందుకుంటుంది అని ఇపుడు నుంచే బజ్ ఉంది. దీనితో భారీ డిమాండ్ ఏర్పర్చుకున్న ఈ చిత్రానికి లేటెస్ట్ గా శాండిల్ వుడ్ బిజినెస్ పై లేటెస్ట్ బజ్ తెలుస్తుంది. అయితే మేకర్స్ 30 కోట్ల మేర డిమాండ్ చేస్తుండగా కన్నడ బయ్యర్స్ 25 వరకు వెళ్తున్నారట. దీనితో 30 కోట్ల మేర గాని బిజినెస్ లాక్ అయితే టాలీవుడ్ నుంచి మరో బిగ్గెస్ట్ రికార్డు ఉన్న బిజినెస్ గా పుష్ప 2 నిలుస్తుంది అని చెప్పాలి.

## ఆల్ టైం రికార్డు క్రియేట్ చేసిన 'గుంటూరు కారం' మాస్ స్ట్రైక్




సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ గుంటూరు కారం. త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇక హారికా హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై దీనిని గ్రాండ్ లెవెల్లో సూర్య దేవర రాధాకృష్ణ నిర్మిస్తుండగా థమన్ సంగీతాన్ని, పీఎస్ వినోద్ ఫోటోగ్రఫిని అందిస్తున్నారు. ఈ భారీ ఫ్యామిలి యాక్షన్ మాస్ ఎంటర్టైనర్ నుండి నిన్న సూపర్ స్టార్ కృష్ణ గారి జయంతి సందర్భంగా మాస్ స్ట్రైక్ పేరుతో ఫస్ట్ గ్లింప్స్ టీజర్ ని రిలీజ్ చేసారు మేకర్స్. కాగా ఆ గ్లింప్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు పవర్ఫుల్ మాస్ లుక్, స్టైల్, స్వాగ్, బీజీఎమ్, విజువల్స్ వంటివి అందరినీ ఆకట్టుకుని సూపర్ రెస్పాన్స్ సొంతం చేసుకున్నాయి. అయితే విషయం ఏమిటంటే, తాజగా ఈ మాస్ స్ట్రైక్ గ్లింప్స్ 24 గంటల్లో ఏకంగా 25 మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుని ఆల్ టైం రికార్డు సొంతం చేసుకుని ఇంకా యూట్యూబ్ లో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుంది. కాగా గుంటూరు కారం మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి 2024 జనవరి 13 న గ్రాండ్ గా విడుదల చేయనున్నారు మేకర్స్.

## స్వయంభు కోసం నిఖిల్ రెమ్యునరేషన్ ఎంతంటే?

కార్తికేయ 2 తర్వాత యంగ్ హీరో నిఖిల్ కి పాన్ ఇండియా అప్పీల్ వచ్చింది. దీంతో సినిమా కథల ఎంపికలో యూనివర్శల్ టచ్ ఉండే విధంగా ప్లాన్ చేసుకుంటున్నారు. అందులో భాగంగా ఇప్పటికే స్పై అనే చిత్రాన్ని చేస్తున్నాడు. ఈ మూవీ సుభాష్ చంద్రబోస్ మరణం వెనుక మిస్టరీ ని చేధించే యువకుడిగా నిఖిల్ పాత్ర ఉండబోతోంది. కాన్సెప్ట్ అయితే కొత్తగా అందరికి రీచ్ అయ్యేలా ఉందని చెప్పొచ్చు.కొద్ది రోజుల క్రితం వీర్ సవార్కర్ లైఫ్ లో ఓ భాగం అయిన ది ఇండియా హౌస్ స్టోరీతో మూవీ కన్ఫర్మ్ చేశాడు. వి మెగా పిక్చర్స్ సమర్పణలో రామ్ చరణ్ అభిషేక్ అగర్వాల్ ఈ మూవీని పాన్ ఇండియా లెవల్ లో నిర్మిస్తోన్నారు. 19వ దశకంలో లండన్ లో జరిగే



కథగా దీనిని ఆవిష్కరించబోతున్నారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ టైటిల్ మోషన్ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఇప్పుడు ఇండియన్ హిస్టరీ లో ఒక వారియర్ కింగ్ గా స్వయంభు అనే టైటిల్ మూవీని ఎనౌన్స్ చేశాడు. ఠాకూర్ మధు సమర్పణలో ఫిక్షల్ స్టూడియోస్ ఈ మూవీని భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా నిర్మిస్తోంది. ఈ మూవీతో భరత కృష్ణమా చారి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇదిలా ఉంటే కార్తికేయ 2కి నిఖిల్ 8 కోట్ల వరకు రెమ్యునరేషన్ గా తీసుకున్నాడు.అయితే ప్రస్తుతం చేయబోయే స్వయంభు చిత్రానికి రెమ్యునరేషన్ కాకుండా సినిమా లాభాల్లో వాటా తీసుకోవడానికి కమిట్ అయినట్లు తెలుస్తోంది. నిఖిల్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న సినిమా ఇది కావడం విశేషం. కంప్లీట్ వార్ బ్యాక్ డ్రాప్ లో సరికొత్త ప్రపంచంలోకి స్వయంభు చిత్రంతో తీసుకొని వెళ్ళనున్నారంట. ఇక మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ తోనే సినిమా కంప్లీట్ చేసి విజువల్ ఎఫెక్ట్ తో ఆవిష్కరించాలని అను కుంటున్నారు. దానికోసమే ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. అలాగే నిఖిల్ కెరియర్ లో మొదటిసారిగా పవర్ ఫుల్ యాక్షన్ హీరో తరహా పాత్రని స్వయంభు మూవీలో చేయబోతున్నాడు. అందుకే రెమ్యునరేషన్ వదులుకొని సినిమా లాభాల లో వాటా తీసుకోవడానికి డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## అభిరాం 'అహింస' పై అందరిలో ఆసక్తి




దగ్గుబాటి ఫ్యామిలీ నుండి వస్తున్న యువ హీరో అభిరాం. సురేష్ బాబు చిన్నకొడుకైన అభిరాం తొలిసారిగా అహింస మూవీ ద్వారా టాలీవుడ్ కి హీరోగా పరిచయం అవుతున్నారు. తేజ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై కిరణ్ గ్రాండ్ గా నిర్మించారు. గీతికా హీరోయిన్ గా నటించిన అహింస నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రలు అన్ని కూడా ఆకట్టుకుని ఆడియన్స్ లో మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి.ఆర్ పి పట్నాయక్ సంగీతం అందించిన ఈ మూవీ లవ్, యాక్షన్, ఎమోషనల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. కాగా ఈ మూవీ గ్రాండ్ గా రేపు అనగా జూన్ 2న థియేటర్స్ లో రిలీజ్ కానుండడంతో సినిమా ఎలా ఉంటుందో, అలానే అభిరాం నటుడిగా ఏ రేంజ్ లో ఆకట్టుకుంటాడో అనే ఆసక్తి అందరిలో నెలకొంది. కాగా తొలి సినిమా అయినప్పటికీ కూడా అభిరాం బాగా నటించాడని, అలానే సినిమా కూడా తప్పకుండా అందరి అంచనాలు అందుకుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తోంది యూనిట్.

## అమెరికాకు వెళ్లబోతున్న ఇండియన్

కమల్ హాసన్ సూపర్ హిట్ చిత్రం భారతీయుడు సినిమాకు సీక్వెల్ గా రూపొందుతున్న చిత్రం ఇండియన్ 2. శంకర్ దర్శకత్వంలో రూపొందు తున్న ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకున్నట్లుగా సమాచారం అందుతోంది. ఈ సిని మా అనేక అవాంతరాలను దాటు కుని ముగింపు దశకు చేరుకుంది. వరుస ఏదో ఒక వివాదం కారణం గా సినిమా మొత్తం క్యాన్సిల్ అ య్యిందని అనుకుంటూ ఉండగా నిర్మాణ సంస్థకు మరియు దర్శకుడి కి మధ్య ఒప్పందం కుదరడంతో మళ్లీ మొదలు అయ్యింది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇండియన్ 2 సినిమా ను బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ లో షూట్ చేస్తున్నారు.ఒక వైపు చరణ్ తో గేమ్



ఛేంజర్ సినిమాను రూపొందిస్తున్న దర్శకుడు శంకర్ మరో వైపు ఇండియన్ 2 సినిమా యొక్క షూటింగ్ ను కూడా చకచక చేస్తున్నాడు.ఇక ఈ సినిమా యొక్క తాజా షెడ్యూల్ చెన్నై లో పూర్తి అయ్యింది. మరో వారం లేదా పది రోజుల్లో సినిమా యొక్క తదుపరి షెడ్యూల్ ను అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో ప్రారంభించబోతున్నారు.పది రోజుల పాటు అక్కడ కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లుగా యూనిట్ సభ్యులు పేర్కొన్నారు. అమెరికాకు వెళ్లబోతున్న టీమ్ మెంబర్స్ ఇప్పటికే ఏర్పాట్లు మొదలు పెట్టినట్లుగా తెలుస్తోంది. ఇండియన్ 2 లాస్ ఏంజిల్స్ షెడ్యూల్ తో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి అవ్వబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా లో కమల్ హాసన్ తో పాటు కాజల్ అగర్వాల్.. రకుల్ ప్రీత్ సింగ్ సిద్దార్థ్.. సముద్రఖని.. బాబీ సింహా ఇంకా పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. విక్రమ్ సినిమా తర్వాత కమల్ సినిమాలపై అంచనాలు భారీగా పెరిగాయి. పైగా ఇది శంకర్ సినిమా అవ్వడంతో పాన్ ఇండియా రేంజ్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను విడుదల తేదీని త్వరలో ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com